జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 106 | హైదరాబాద్, జూన్ 30 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే...

# 75 ఏళ్ళ స్వాతంత్రానికి సార్ధకత

## ఘనంగా కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ 24వ వార్షికోత్సవం...

**సమన్యాయమే లక్ష్యంగా త్వరలో ప్రజల ముందుకు రానున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...**

**జీవించి ఉన్నప్పుడే తల్లిదండ్రులను పిల్లలు సన్మానించుకునే పరిస్థితి రావాలి...**

**బహుజన హక్కుల సాధనకు పార్స్ నాంది పలుకుతుంది...**

**వార్షికోత్సవ సభలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...**

**కీ.శే. కటికల రామకోటి పేరు మీద పోస్టల్ స్టాంప్ విడుదల**











బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి):కీ.శే. కటికల రామకోటి 24 వ వర్ధంతి సందర్భంగాకీ.శే.కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ,స్నేహ క్లబ్–బాపట్ల వారి 24 వ వార్షికోత్సవ వేడుకలు బాపట్ల లోని సూర్యకాళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల మురళీ గౌడ్ అధ్యక్షత వహించగా,పార్స్ నేషనల్ కన్వీనర్, స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ డా. కటికల శివభాగ్యరావు ఐ ఆర్ ఎస్ (వి ఆర్ ఎస్ ), కటికల వెంకటరావు ఐ డి ఎ ఎస్ , కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, జమ్మూకాశ్మీర్, కటికల రాంబాబు డి ఈ ఎఫ్ పంచాయితీరాజ్, కటికల క్రాంతికుమార్ స్నేహ గ్రూప్ ఎండి, కుటుంబ సభ్యులు అందరికి ఆహ్వానం పలుకగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉప్పాల మురళీ గౌడ్,పార్స్ గౌరవ సలహాదారు తట్టి అర్జునరావు యాదవ్,రిటైర్డ్ జడ్జి బి. వినయ్ కుమార్ ,పార్స్ అడ్వయిజరీ బోర్డు జి. ఉమామహేశ్వరరావు, (మిగతా 2లో..)

# తొమ్మిదేండ్లలో చూసింది ట్రైలరే..

**అసలు సినిమా ముందుంది.. తెలంగాణ ప్రగతిపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు**



హైదరాబాద్ :తొమ్మిదేండ్లలో మీరు చూసింది ట్రైలరే అని.. అసలు సినిమా ముందు ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ జర్నీ ఇప్పుడే మొదలైందని.. కేసీఆర్ మనసులో ఇంకా చాలా ప్రణాళికలు ఉన్నాయని ఆయన తెలిపారు. నానక్‌రామ్‌గూడలో క్రెడాయి కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జానపద గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సాయిచంద్‌కు నివాళులర్పించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 95 నుంచి 100 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మాటలు చెప్పడం ఈజీనే కానీ.. తొమ్మిదేండ్లలో ఎక్కడ ఉన్న తెలంగాణ ఎక్కడికి వచ్చిందో ఆత్మవలోకనం చేసుకోవాలని మంత్రి కేటీఆర్ అన్నారు.

# బెంగళూరులో ప్రతిపక్షాల రెండవ సమావేశం: శరద్ పవార్



న్యూఢిల్లీ : తదుపరి ప్రతిపక్షాల సమావేశం బెంగళూరులో జరగనుందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షుడు శరద్ పవార్ గురువారం ప్రకటించారు. బిజెపికి వ్యతిరేకంగా ఐక్య ఫ్రంట్ కోసం రెండో సమావేశం సిమ్లాలో ఉండవచ్చని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. అయితే రెండో సమావేశం సిమ్లాలో కాదని, బెంగుళూరులో జులై 13 లేదా 14 వ తేదీన గాని వుంటుందని శరద్ పవార్ ప్రకటించారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దె దించేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు 16 ప్రతిపక్ష పార్టీలు ఈ నెల 23న పాట్నాలో సమావేశమైన సంగతి తెలిసిందే. పాట్నా సమావేశంలో ప్రధాని పదవిపై ఎలాంటి చర్చ జరగలేదని ఇటీవల శరద్ పవార్ ప్రకటించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పాటు దేశంలోని కొన్ని ప్రాంతాల్లో మతహింసను ప్రోత్సహించేందుకు జరుగుతున్న ఉద్దేశపూర్వక ప్రయత్నాలపై చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు.



# పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే...

# 75 ఏళ్ళ స్వాతంత్రానికి సార్ధకత















(మొదటి పేజీ తరువాయి)

పార్స్ ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి.స్టేట్ ప్రెసిడెంట్, కేంద్ర కమిటీ మెంబర్ సాల్మన్ రాజు శూద్ర,గుమ్మడి మనోరంజన్ CEO, స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్,డి ఎస్ పి , ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్ కటికల రవికుమార్,నమ్మి అప్పారావు యాదవ్, యం. పిచ్చయ్య , పార్స్ కేంద్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి యం. పద్మశర్మ, పార్స్ సెంట్రల్ వర్కింగ్ నెంబర్ డా. కందుల చందుయాదవ్, ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ డా. పి. పరమశివన్, పార్ట్స్ స్టేట్ కోఆర్డినేటర్ ఎ. బలరామ్, దాసరి శ్యామ్ లివింగన్,షంషేర్ సయ్యద్,డి.కె. వి. ప్రకాష్ ,కందుల సాంబశివరావు గౌడ్,మేడిబోయిన గంగా యాదవ్ లు పాల్గొన్నారు. మొదట కీ.శే. కటికల రామకోటి కాంతమ్మల, మరియు పూలే అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేయగా, సాల్మన్ రాజు శూద్ర, గుమ్మడి మనోరంజన్ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.సభికులను అందరిని పరిచయం చేసిన అనంతరం పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ మనిషి జీవిత కాలం నేడు అరవై, డెబ్బై ఏళ్ళు మాత్రమే నని, ప్రతీ మనిషి తను జీవించిన కాలంలో సమాజానికి ఉపయోగ పడేలా ఏం చేశామో అని పునరాలోచించుకోవాలన్నారు. నాడు పూలే అంటే ఎవరో తెలియ కుండానే పూలే ఆశయాలు మెచ్చి ఆయనను అంబేద్కర్ లాంటి మహానుభావుడు గురువుగా భావించారని గుర్తు చేశారు.నేడు 24 వ వార్షికోత్సవం జరుపుకుంటున్నామని ఈ 24 ఏళ్లలో ఏం సాధించామో ఒక్కసారి ఆలోచించాలి అన్నారు.తాను తన తల్లిని బాల్యంలోనే కోల్పోయానని, మా తండ్రి రామకోటి మమ్మల్ని కష్టపడి పెంచారన్నారు.గత 24 ఏళ్లుగా తన తల్లి కటికల కాంతమ్మ పేరు మీదుగా ప్రతీ బహుజనుడి పిల్లలు చదువుకోవాలని స్నేహ సంస్థలు ఏర్పాటు చేసి వారి విద్యకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు.బహుజనులు అంటే ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనార్టీ లు మాత్రమే కాదని అన్ని కులాలలో, మతాలలో ఉన్న నిరుపేదలు, దేశాభివృద్ధిని కాంక్షించే వారే బహుజనులు అన్నారు.ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు సాధించుకున్న రోజునే నిజమైన దేశాభివృద్ధి జరిగినట్లు అన్నారు.తాము కష్టపడి తమ పిల్లల్ని గొప్ప చదువులు చదివిస్తున్న తల్లిదండ్రులను, తాగుబోతులుగా ఉండే స్థాయి నుండి మద్యం మానేసిన వారిని, ఆదర్శ రైతులను గత కొన్నేళ్లుగా సన్మానిస్తున్నామన్నారు.ప్రజల అభివృద్దే దేశాభివృద్ధి కానీ మాటల్లో దేశాభివృద్ధి ఉండదన్నారు.పిల్లలు తల్లిదండ్రులను సన్మానించుకునే పరిస్థితులు రావాలన్నారు. పోటీ పరీక్షల కోసం ఎన్నో పుస్తకాలు పంచామని ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయని ఆత్మ విమర్శ చేసుకొని, పొరపాట్లను దిద్దుకుంటూ ముందడుగు వేయాలన్నారు.16 కాలేజీ లు ఏర్పాటు చేసి లక్షల మందిని చదివించి ఉద్యోగం సంపాదించేలా చేసిన తట్టి అర్జున్ రావు లాంటి, సమాజ సేవ ద్వారా పలువురి అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్న నమ్మి అప్పారావు లాంటి వారి అనుభవాలు భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలన్నారు.ప్రతీ ఒక్క బహుజనుడు లక్షాధికారి కావాలన్నదే తన కోరిక అని అన్నారు.ప్రతీ పేద వాడికి కష్టపడే తత్త్వం ఉందని, పని కల్పిస్తే ప్రతీ బహుజనుడు ఒక సొంత ఇంటివాడు కాగలడన్నారు.పూరి గుడిసె లేని ఊరిని చూసినప్పుడే 75 ఏళ్ళ స్వాతంత్ర్యం కు సార్ధకత అన్నారు.ప్రతీ పేదవాడిని ప్రభుత్వమే చదివించాలని, ఉద్యోగానికి, వ్యాపారానికి చేయూతను అందివ్వాలని తెలిపారు.బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా,బీసీ ని ముఖ్యమంత్రి చేయడం కోసం పార్స్ ఆధ్వర్యంలో త్వరలో పోరాటం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.అన్ని కులాల వారిని ఏకతాటి పైకి తెచ్చి మనకు రావాల్సిన నిధులను, మన హక్కులను సాధించుకుందామన్న తపన తో నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించబోతున్నామని , మాస్టర్ కీ ఛానల్, స్నేహ టీవి, ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక అందులో భాగమే అని అన్నారు.పేద ప్రజల్ని ఒక ఎం ఎల్ ఎ గా చేసే బాధ్యత పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి దే అన్నారు.సేవాతత్పరత బహుజనులలోనే ఎక్కువ అని,రానున్న పదేళ్లలో ఎన్ జి ఒ ల అవసరం లేకుండా ప్రభుత్వమే అందరికీ సహాయకారిగా ఉండాలన్నారు.

**ఈ సందర్భంగా తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ ...**

తొమ్మిది నెలల్లో రానున్న యుద్దాన్ని ఎదుర్కొనేందుకు శక్తి యుక్తులు సమకుర్చుకోవాలన్నారు.పుస్తకం లేకుండా చదువు ఆగకూడదని తన పిల్లలను చదివించి గొప్ప స్థాయికి తెచ్చిన రామకోటి గారి స్ఫూర్తి తో ప్రతీ ఒక్కరు తమ పిల్లలను చదివించాలన్నారు.తన తండ్రి చదువుకోకున్నా తనని చదివించబట్టే తాను ఇన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేశానని,ఎన్నో ఏళ్లుగా 64 సేవా సంస్థలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవ చేస్తున్న శివ భాగ్యారావుకు ధన్యవాదాలు తెలియజేశారు.అన్ని కులాల కలయికతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనే తాడును ఏర్పాటు చేస్తే దానితో ఎటువంటి వారినైనా బందించవచ్చని అన్నారు.

**నమ్మి అప్పారావు మాట్లాడుతూ ...**

రానున్న ఎన్నికలలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడ్డ పార్స్ కు అందరూ మద్దత్తు ఇవ్వాలని కోరారు.

పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సభికులను చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులను, డిగ్రీలోని ప్రతిభావంతులకు, ఉత్తమ తల్లిదండ్రులకు , కష్టపడి పొలము సంపాదించిన రైతుకు రైతు పుష్కారము మొదలగు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేసిన వారికి వారికి పలు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ టివి ఏపీ ఇన్ఛార్జి గురజాల శ్రీనివాస్, డా. కాగిత వర ప్రసాదరావు, కాగిత సుందర దాన్,పరాన్ రాజేష్, కటికల మోషే,యేవూరి భూపతి రావు,మార్పు ఆనంద్ కుమార్,ఏకసిరి నరసింహారావు,చల్లా వెంకటేష్,మన్యం నతానియేల్,షేక్ తాజుద్దీన్,కాగిత శామ్యూల్,పి. వి. జె. రామారావు,రామిశెట్టి శ్రీనివాసులు,పి.వి. నాగ ఫణీంద్ర కుమార్, రుద్రపాటి శోభాచంద్,దేవరకొండ ప్రసాదరావు,తాళ్ళూరి రజనీకాంత్,పి. సుధాకర్, సలాలుద్దీన్,శ్రీమతి గురజాల రమా శ్రీనివాస్,అమిరిశెట్టి శ్రీధర్,చేజెర్ల సతీష్,కాండ్రు సురేష్,దేవరపల్లి చెంచుబాబు,నందలూరి శ్రావణ్ కుమార్,వీరమల్లు చెన్నారావు,పి.రంజిత్ కుమార్,ఘంటా శంకరరావు, గండికోట రాంబాబు,ఉప్పాల వీరాస్వామి,సూరగాని రాజశేఖర్,చీమలదిన్నె నారాయణ, వక్కలగడ్డ నాగబాబు,దాసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.









## భువనగిరి కలెక్టర్ కార్యాలయం ముందు విశ్రాంత ఉద్యోగుల నిరసన: బొమ్మకంటి



యాదాద్రి భువనగిరి, 28 జూన్ ప్రజాపాలన: నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేసిన జేఏసీ విశ్రాంత ఉద్యోగులు. భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం నాడు న్యాయమైన తమ డిమాండ్ల ను నెరవేర్చాలని జెఎసి విశ్రాంత ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు- 1. విశ్రాంత ఉద్యోగస్తులకు ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు అందజేయాలి. 2. విశ్రాంత ఉద్యోగస్తులకు ఆరోగ్య గుర్తింపు కార్డులను అందజేయాలి అంతే కాకుండా అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో వాటిని ఆమోదించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 3. విశ్రాంత ఉద్యోగస్తులకు తెలంగాణ ఇంక్రిమెంట్లు అందజేయాలి. 4. ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ అలవెన్స్ రూపాయలు 600 నుండి 2000 రూపాయలకు పెంచాలి. 5. రెండవ పే రివిజన్ కమీషన్ ను వెంటనే నియమించాలి. 6. డిఏ బకాయిలను వాయిదా పద్దతి లో కాకుండా ఏక మొత్తంగా అందజేయాలి. 7. ప్రతి జిల్లా ప్రధాన కేంద్రం లో విశ్రాంత ఉద్యోగస్తుల కొరకు వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలి 8. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విశ్రాంత ఉద్యోగుల కొరకు భవనాలను ప్రభుత్వం నిర్మించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందుబాటులో ఉన్న భువనగిరి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి జెఎసి ఆధ్వర్యంలో అందజేశారు. న్యాయమైన తమ డిమాండ్ల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అడిషనల్ కలెక్టర్ ను విశ్రాంత జేఏసీ సభ్యులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బండారు రవివర్ధన్, కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, యమగాని. బుగ్గయ్య , డి.బాల నర్సయ్య, ఎం. బాలేశ్వర్, డి. నరసయ్య, జి.జగన్ మోహన్,జి.సతీష్, వై.పురుషోత్తం రెడ్డి, జి.లక్ష్మీనారాయణ, వి.యాదగిరి, ఎస్. బాల బాలకిషన్, పి. శంకర్ రెడ్డి, వి. బాల్ రెడ్డి, కే బిక్షపతి, ఎం. సాంబయ్య గౌడ్, ఎన్. లచ్చయ్య, కే.సీనారెడ్డి, వి. రాజా రాములు, వి. శ్రవణ్ కుమార్, జి.రాములు తదితర విశ్రాంత ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమ గళం సాయిచంద్ మరణం చాలా బాధాకరం



శంకరపట్నం జూన్ 29 ప్రజాపాలన రిపోర్టర్: మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన గళంతో ఊపిరి పోసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని తన పాట మాటతో చైతన్యవంతులను చేసి, రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన సాయిచందు అకాల మరణం చాలా బాధాకరమని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మానకొండూర్ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్ అన్నారు. అతని మరణం యావత్ తెలంగాణ రాష్ట్రానికి, కళాకారులకు ఎంతో తీరని లోటని సాయిచంద్ ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ వరప్రదాయని గౌరవెల్లి ప్రాజెక్టు

### తాగు, సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ దే
### మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ కు అందిన అభివృద్ధి పొలాలు
### ఎమ్మెల్యే సతీష్ బాబును ప్రజలు అక్కున చేర్చుకోవాలి
### ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డీ



సైదాపూర్ / ప్రజా పాలన జూన్ 29: ఒకప్పుడు కరువు, కాటకాలతో అల్లాడిన మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి నేడు గౌరవెల్లి ప్రాజెక్ట వరప్రదాయని అని ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, సైదాపూర్ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ట్రయల్ నిర్వహించారు. ట్రయల్ రన్ ద్వారా ఉబికి వస్తున్న నీరుతో ఆ ప్రాంతం సందర్శకులు పులకించిపోయారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి నిరంతరం నీరు ప్రవహించాలని ప్రార్థనలు చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ...గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలను కేటాయించిందని, ఈ ప్రాజెక్టు ఒకటిన్నర టీఎంసీల నుండి 12 టీఎంసీలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఈ ప్రాజెక్ట నిర్మాణం 1600 ఎకరాల్లో చేపట్టగా ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్, అక్కన్నపేట ,సైదాపూర్, ఎల్కతుర్తి, వేలేరు, చిగురుమామిడి, ధర్మసాగర్, భీమవరపల్లి, మండలాల్లోని పంట పొలాలకు నీరు అందుతుందని పేర్కొన్నారు. గోదావరి లోని నీటిని కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లింకు ప్రాజెక్టులను నిర్మించి ప్రతి ఎకరాకు నీరు అందించి రైతుల పాదాలు తడుపుతానని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట వంద నిలబెట్టుకున్నాడని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులకు విమర్శించేందుకు అవకాశాలు లేక కేవలం రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు .ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇంకా ప్రజల్లో నమ్మకం ఉందని ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ,సౌమ్యుడు ,నిజాయితీపరుడు, బడుగు బలహీన వర్గాల ప్రజల మనసులు గెలిచినవాడు,మృదుస్వభావి అయిన ఎమ్మెల్యే సతీష్ బాబును మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని ఎంపీపీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చందా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాయిత రాములు, ఎంపీటీసీ సభ్యులు ఏరికొండ ఇందిరా సుధీర్, మండల ప్రచార కార్యదర్శి నవీన్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే మంత్రిని విమర్శించే స్థాయి కాదు




మేడిపల్లి, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి పాటుపడి ప్రజల మన్నులను పొందాలి తప్ప నోరుంది కదా అని ఎమ్మెల్యేను మంత్రిని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి కి ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు చీకొడతారు. తెలంగాణలో కనీవినీ ఎరగని అభివృద్ధి జరుగుతోంది. ఉప్పల్ లో కూడా ప్రగతి పరుగులు పెడుతోంది. ఇది కనిపించడం లేదా? మందముల పరమేశ్వర రెడ్డి అని ఉప్పల్ బిఆర్ఎస్ కమిటీ ప్రశ్నించింది. ఉప్పల్లో కార్పొరేటర్ గా గెలిచిన నుంచి మీసతీమణి రజిత పరమేశ్వరరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తప్ప, కేంద్ర నిధులు వచ్చాయి? ఎన్ని పనులు చేశారో చెప్పాలని ఉప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప్పల్ అభివృద్ధికి కనీసం పైసా ఖర్చు చేయని ఎంపి రేవంత్ రెడ్డి ని ముందు నిధుల కోసం ప్రశ్నించండి? నిధులు తెచ్చి పనులు చేయండి. అప్పుడు మాట్లాడాలని సంతోష్ రెడ్డి సూచించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ను విమర్శించే స్థాయేనా నీది అని పరమేశ్వర రెడ్డి ని నిలదీశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీకు వుందా? ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకో అని సూచించారు. పెద్ద నాయకులను తిడితే పెద్ద మనిషివి కాలేవని హితవుపలికారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ఎవరు పూర్తి చేయాలో కూడా అవగాహన లేని పరమేశ్వర రెడ్డి రాజకీయాలు మాట్లాడడం విడ్డూరంగా వుందన్నారు. ఆయన రాజకీయ పరిణతి, అవగాహన ఎంతో ఈ ఒక్క విషయం తోనే తేలిపోయిందని సంతోష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉప్పల్ లో కాంగ్రెస్, బిజెపిపార్టీలు రాజకీయంగా కలిసిపనిచేస్తున్నట్టు కనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను తన పనులుగా గొప్పలు చెప్పుకుంటే ప్రజలు నమ్మరన్నారు. సోషల్ మీడియాలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన అబద్దాలు ఎప్పుడూ నిజాలు కావని హితవు పలికారు. ముందు నిన్ను నమ్మి గెలిపించిన ఉప్పల్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవెర్చు అని సూచించారు. సమస్యలు పై దృష్టి సారించమని ఆయన చెప్పారు. ఉప్పల్ కు శిల్పారామం తెచ్చింది మేము కాదా అని సంతోష్ రెడ్డి ప్రశ్నించారు. మూసిని సుందరీకరించింది మేము కాదా? అన్నారు. ఉప్పల్ భగయత్ సమస్యను పరిష్కరించింది మా ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఉప్పల్లో వరద ముంపు నివారణకు బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది. ఉప్పల్ కు అత్యంత ప్రతిష్టాత్మకంగా స్కైవాకు తెచ్చి సుందరమైన ఉప్పల్ గా తీర్చిదిద్దామన్నారు. ఉప్పల్ నల్లచెరువును మీ హయాంలో కబ్జాలు చేస్తే కాపాడి అభివృద్ధి మేం చేస్తున్నామన్నారు. మేము చేసిన అభివృద్ధి చూపిస్తాం.. నువ్వు చేసింది ఏంటో చెప్పు? బహిరంగ చర్చకు సిద్ధమేనా?/ ప్రజల ముందు తేల్చుకుందాం.. రా? అని సంతోష్ రెడ్డి సవాలు విసిరారు.నేనే అభివృద్ధి చేశానని చెప్పే ధైర్యం నీకుంటే కార్పోరేటర్ పదవికి రాజీనామా చెసి ఎన్నికలలో మళ్లీగెలిచి మాట్లాడు? అని సంతోష్ రెడ్డి అన్నారు. ఈ ప్రధాన కార్యదర్శి మస్కా సుధాకర్,ఉపాధ్యక్షుడు అన్నె వెంకటేష్,కార్యదర్శి సురవి సత్యపాల్ రెడ్డి, కార్యదర్శి ఆంజనేయులు,కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి,డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షుడు వేముల వెంకట్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షుడు గొరిగే ఐలేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు చిలుగూరి శ్రీకాంత్,మహిళ అధ్యక్షురాలు అనితా రెడ్డి యూత్ అధ్యక్షుడు అరటికాయలు వంశీ ముదిరాజ్,యూత్ కార్యదర్శి భరత్ రెడ్డి,బి అర్ ఎన్ సీనియర్ నాయకులు టం టం వీరేశం,సోమసాని ప్రవీణ్,నాయబు వెంకటేశ్వర్ రావు, సల్ల శ్రీకాంత్, మహిళ నాయకురాలు పాశం హేమలత,నిర్మల,శ్యామల,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నేతలను విమర్శించే స్థాయి మీది కాదు




మేడిపల్లి, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :నాడు ఇందిరమ్మ దళితులకు ఇళ్లను కట్టించింది.. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పాల్పడింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం దళితుల కోసం దళితబంధు ఇస్తుంటే.. అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు దొంగల ముఠాగా ఏర్పడి దళితులకు చేరకుండా మింగేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పైసకు పనికి రాని దొంగల ముఠాకు ఎంపీ రేవంత్‌రెడ్డిగారిని, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజు ,ఏ - బ్లాక్ ఎస్ .సి .సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారం అరుణ్, చిల్కానగర్ మహిళా అధ్యక్షురాలు సుశీల ,ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి ,చిల్కానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, చల్ల ప్రభాకర్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూదందాలు.. కబ్జాలే మీ బతుకు.. పేరుకు బీఆర్ఎస్ నాయకులు.. చేసేదంతా కూడా నిత్యం దందాలు.. భూ కబ్జాలు.. కానీ దయ్యాలు వేదాలను వల్లించినట్టుగా పైకి మాత్రం నీతులు చెప్పితే ప్రజలు నమ్మే రోజులు పోయాయన్నారు. ఎదుటి వారిని విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని గట్టి హెచ్చరించారు. లేచిన కానుంచి దందాలు, కార్యక్రమాల పేరుతో చందాలు, భూకబ్జాలు చేసే మీ దొంగల ముఠా కాంగ్రెస్ నేతలను, ప్రజా ప్రతినిధులను విమర్శించే స్థాయి లేదన్నారు. కటిక పేదరికంలో ఉన్న దళితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన దళితబంధులో 40-60శాతం కమీషన్లు మింగుతున్న ఈ దొంగల ముఠాపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధిని నాటి నుంచి నేటి వరకు చేసింది, చేస్తుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులేనన్నారు. కబ్జాకోరు సంతోష్‌రెడ్డి.. జైలుకుపోయింది మరిచినవా ఉప్పల్‌హిల్స్, కురుమనగర్‌లో స్కూల్ కోసం కేటాయించిన 1700 గజాల స్థలాన్ని వేముల సంతోష్‌రెడ్డి, అతడి ముఠా కబ్జాకు పాల్పడి జైలుకు పోయి వచ్చిందని లింగంపల్లి రామకృష్ణ గుర్తు చేశారు. జైలుకు పోయిన వచ్చినా కబ్జాలు ఆగలేదన్నారు. ఇదే కాకుండా గత కార్పొరేటర్ వద్ద అనుచరుడి ఉంటూ బుల్లెట్ బండిపై చక్కర్లు కొడుతూ ప్రజల నుంచి భారీగా వసూలు చేసిన చరిత్ర సంతోష్‌రెడ్డిదన్నారు. ఊరి నుంచి వచ్చేటప్పుడు మూట సంకల పెట్టుకొని వచ్చిన సంతోష్‌రెడ్డి.. ఈరోజు కోట్ల రూపాయలు ఎలా సంపాదించావో ఉప్పల్‌లో అందరికీ తెలుసన్నారు. రోజుకో లీడర్‌ను, సంవత్సరానికో పార్టీ మార్చే నీవు మా నాయకులను విమర్శించే అర్హత లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పిస్తానని లక్షల్లో నీవు, నీ అయ్య వసూలు చేసిన చిట్టా త్వరలోనే బయట పెడుతామన్నారు. మస్కా నోరు మూసుకో.. ఇంకెంత కాలం మస్కా వేస్తూ జనాన్ని మోసం చేస్తావంటూ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ ప్రశ్నించారు. దళితవాడల్లో సీసీ రోడ్లను నిర్మిస్తుంటే కాంట్రాక్టర్ వద్ద కమీషన్లు అడిగి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్న దొంగవని మస్కాపై ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో డిపాజిట్ కూడా గల్లంతయ్యే పరిస్థితికి బీఆర్ఎస్‌ను దిగదార్చిన దొంగల ముఠా అంటూ మస్కాను హెచ్చరించారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

ప్రతి ఒక్కరినీ భాగస్వాములు కావాలిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 30, జూన్ 2023

## కమ్యూనిస్టులపై నిందలు తగునా?

ఈ నెల 11వ తేదీన ఆంధ్రజ్యోతిలో చెరుకూరి సత్యనారాయణ గారు రాసిన వ్యాసం చదివాక ఇలా రాయవలసి వచ్చింది. కమ్యూనిస్టు ఉద్యమాల్లో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను, పిల్లలను కమ్యూనిస్టులు పట్టించుకోవటం లేదంటూ చేసిన తీవ్ర ఆరోపణలు నన్ను ఎంతో బాధించాయి. శ్రీకాకుళం గిరిజనోద్యమంలో మా అమ్మా, నాన్నలు పంచాది నిర్మల, పంచాది కృష్ణమూర్తి అమరులయ్యారు. నాకు ఐదేళ్లు నిండగానే మా నాన్నను 1969 మే 27న ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో కాల్పించింది. ఆ తరువాత కొద్ది వారాల తరువాత మా అమ్మ నన్ను, మా తమ్ముడ్ని మా తాతగారి ఇంటివద్ద ఉంచి తిరిగి ఉద్యమంలో పాల్గొనడానికి వెళ్లింది. పోలీసులు ఆమెను అదే ఏడాది డిసెంబర్ 22న పొట్టనబెట్టుకున్నారు. అప్పటికి మా తమ్ముడు ఏడాది బాలుడు. మాలాగే ఇంకెంతో మంది తల్లిదండ్రు లిద్దరినీ లేదా ఏ ఒకరినో కోల్పోయినవారున్నారు. తల్లిదండ్రులను, ఎదిగిన బిడ్డలను కోల్పోయిన వారి బాధ, ఆవేదన వర్ణనాతీతం. ఎవరూ తీర్చలేనిది, పూడ్చలేనిది కూడా. అయితే అటువంటి బిడ్డలను, ఆ యా కుటుంబాలనూ కమ్యూనిస్టు పార్టీలు పట్టించుకోవ టంలేదని నిందించడం ఎంతవరకు సబబు? నా వరకు నా అనుభవం చూస్తే ఇది పనిగట్టుకొని కమ్యూనిస్టు పార్టీలపై అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం అనిపిస్తుంది. ఎందుకంటే ఈ రాష్ట్రంలో 1962 నుండి 1978 వరకు కమ్యూనిస్టులకు గడ్డురోజులే. కమ్యూనిస్టు ఉద్యమం రెండు సార్లు నిలువునా చీలిపోయిన కాలమది. నక్సలైట్ ఉద్యమ అణచివేత పేరిట 1969–71 మధ్య ప్రభుత్వం వారిపై తీవ్ర నిర్బంధం ప్రయోగించింది. ఎమర్జెన్సీ కాలంలో కేవలం కమ్యూనిస్టులేగాక యావత్ ప్రజాతంత్ర శక్తులకూ రాష్ట్రం ఓ బందిఖానాలా మారింది. 1969–71 మధ్య దొరికినవారిని దొరికినట్టుగా కొండల్లోకి అడవుల్లోకి తీసుకెళ్లి చెట్లకు కట్టి మరీ కాల్చివేయించింది. వేలాదిమందిని జైళ్లల్లో కుక్కింది. సమాజంలో స్వేచ్ఛగా తిరగలేని అతి క్లిష్టమైన పరిస్థితులను ఆ నాడు కమ్యూనిస్టులు ఎదుర్కొన్న సంగతి అందరికీ తెలిసినదే.అట్టి పరిస్థితుల్లో కూడా ప్రాణాలను కోల్పోయిన తమ సహచరుల కుటుంబాలకు, పిల్లలకు చేయూతనందించాలని చాలామంది కమ్యూనిస్టు నేతలు కృషి చేశారు. కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి గారు, మరికొంతమంది నేతలు (నాకు పేర్లు గుర్తులేవు) అజ్ఞాతవాసంలో ఉంటూ కూడా మా వివరాలు తెలుసుకొని మమ్మల్ని కలవాలనుకున్నారట. కొరియర్ నన్ను ఒరిస్సా లోని ఒక రహస్య ప్రాంతానికి తీసుకువెళ్లారు. అక్కడ నన్ను చూసి మా గురించిన వివరాలన్నీ తెలుసుకొని మేము మా తాతగారింట్లో క్షేమంగా ఉన్నామని తెలిశాక కుదుటపడ్డారు. కామ్రేడ్ చౌదరి తేజేశ్వరరావు, సంపూర్ణమ్మలు జైలులో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు మా సమాచారం తెలుసుకునేవారు. పెరోల్‌పై వచ్చిన సందర్భంలో కూడా సంపూర్ణమ్మ నన్ను కలిసేవారు. కావలసిన వస్తువులు కొనిచ్చేవారు. ఒకసారైతే విశాఖపట్నం తీసుకుపోయి 'మా భూమి' సినిమా చూపించారు. తేజేశ్వరరావు గారు జైలు నుంచి విడుదలయ్యాక శ్రీకాకుళంలో వారింట్లో ఉంచి నన్ను డిగ్రీ చదివించి అండగా నిలిచారు. ఆ సమయంలో మా గురించి తెలుసుకున్న కామ్రేడ్ ఎల్.బి.గంగాధరరావు గారు (ఆనాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి), కామ్రేడ్ డి.బిక్షావతి గారు (రాష్ట్ర మహిళా నాయకురాలు) మాకు బట్టలు పంపించారు. మా తమ్ముడు పంచాది ప్రభాకరరావు (విశ్వం) గుండె జబ్బుకు గురయ్యాడు. ఒక వాల్వు పూర్తిగా పాడయింది. ఆ పరిస్థితుల్లో వాల్వు మార్పిడి కోసం ఆనాడు సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ తవనం చెంచయ్య గారు చాలా కృషి చేశారు. కేర్ హాస్పటల్ సర్జన్ డాక్టర్ ప్రసాదరావు గారితో మాట్లాడి 1999లో ఉచితంగా వాల్వు మార్పిడి, బైపాస్ శస్త్ర చికిత్స చేయించారు. ఆయన ఎంతో నాణ్యమైన విదేశీ వాల్వును అమర్చారు. మా వద్ద డైట్ చార్జీలు మినహా హాస్పటల్‌కు సంబంధించిన ఖర్చులేవీ లేకుండా ఉచితంగానే చేశారు. పార్వతీపురం కుట్ర కేసు వాదించిన ప్రముఖ న్యాయవాది పి.ఎల్ నాయుడు గారు (విశాఖపట్నం) మా చిన్నతనంలో మా తమ్ముడిని పెంచుకుని బాగా చదివిస్తానని అడిగారట (అందుకు మా తాతగారు, ఇతర కుటుంబ సభ్యులు అంగీకరించలేదు.). నా చిన్నతనంలో పెరిగిన బొడ్డపాడు గ్రామస్తులు ఇప్పటికీ నన్ను (వారు ఏ గ్రూపులు, పార్టీలకు చెందినవారైనా) వారి బిడ్డగా చూసుకుంటారు. మా పెళ్లికి బట్టలు కూడా పెట్టారు. నేను రాష్ట్ర కేంద్రంలో సిపిఎం కార్యకర్తగా చురుకుగా పని చేసిన సమయంలో వివిధ ఎం.ఎల్ పార్టీల రాష్ట్ర నాయకులు ముఖ్యంగా కోటయ్య గారు, సాంబశివరావు గారు, విజయకుమార్ గారు ఇలా చాలా మంది కలిసినపుడు మా యోగక్షేమాల గురించి ఎంతో ఆప్యాయంగా తెలుసుకునేవారు. ప్రత్యక్షంగా మాతో మాట్లాడకపోయినా ఆ యా సందర్భాల్లో మా గురించి ఫలానా జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు భోగట్టా చేశారని నేను కలిసినపుడు చాలామంది చెబుతుండేవారు. ఆ రకంగా మేమిద్దరం తల్లిదండ్రులు లేకపోయినప్పటికీ చాలామంది కుటుంబ సభ్యుల మధ్య పెరిగాము. ఇప్పటికీ ఆ అనుబంధాలు, ఆప్యాయతలు కొనసాగుతున్నాయి. వారందరితో మాకు కమ్యూనిస్టు ఉద్యమం తప్ప ఇంకే రక్త సంబంధం ఉంది? అయితే అందరికీ మాలాంటి అనుభవాలే ఉండకపోవచ్చు. కష్ట సమయాల్లో కొందరికి ఏ సహాయమూ అందకపోవచ్చు. ఎన్నో ఇబ్బందులు పడివుండవచ్చు కూడా. మాలాగే తల్లిదండ్రులను కోల్పోయిన చాలామందికి ఏదో ఒకరకంగా కమ్యూనిస్టు పార్టీలు, నాయకులు అండగా నిలిచారు..నిలుస్తున్నారు... నిలుస్తుంటారు. అయితే ఇవేవీ ఎవరూ బయటకు చెప్పరు. కాని ఆ వ్యాసం చూశాక నా అనుభవాలు కొన్నయినా చెప్పాల్సి వచ్చింది. ఎవరేమనుకున్నా కమ్యూనిస్టులు గొప్ప మానవతావాదులు. ఇది తిరుగులేని వాస్తవం. మరో బాధాకరమైన విషయం కమ్యూనిస్టు పార్టీలను పాలకవర్గ పార్టీలతో పోల్చటం. నిరంతరం పేదల కోసం, ప్రజల సంక్షేమం కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడుతున్న త్యాగ చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది. పాలకవర్గ పార్టీలు సంపన్నుల కొమ్ము కాస్తాయన్నది జగమెరిగిన సత్యం. ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగించటం, ప్రజల హక్కులను కాలరాయటం పాలకవర్గ పార్టీల నిత్యకృత్యం. మహిళలని కూడా చూడకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నడిబొడ్డున 2000 సంవత్సరంలో అంగన్‌వాడీ ఉద్యోగులను గుర్రాలతో తొక్కించిన పార్టీతో ఆ పాశవిక నిర్బంధానికి గురైన కమ్యూనిస్టులను పోల్చటం సముచితమా? టిడిపి పట్ల ప్రేమాభిమానాలు, ఆ నాయకుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడానికి అనేక మార్గాలున్నాయి. అందుకోసం ఆ వ్యాస రచయిత కమ్యూనిస్టుల్ని నిందించడం తగునా?

# పుతిన్‌పై కిరాయి సేన విఫల తిరుగుబాటు - సమాధానం లేని ప్రశ్నలు !




తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించకపోవటం, వ్యాగ్నర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వ్యాగ్నర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్–రక్షణ మంత్రి– మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు ?ఇరవై రెండు సంవత్సరాల పాటు రష్యాలో తిరుగులేని అధినేతగా ఉన్న వ్లదిమిర్ పుతిన్ నాయకత్వానికి తొలిసారిగా వ్యాగ్నర్ కిరాయి సాయుధ మూక రూపంలో విఫల సవాలు ఎదురైంది. ఒక్క తూటా కూడా పేలకుండా తిరుగుబాటు ముగిసినప్పటికీ పుతిన్ బలహీనత వెల్లడైంది. తన లక్ష్యం పుతిన్‌ను అధికారం నుంచి తొలగించటం కాదని, తిరుగుబాటు నేత ఎవగెనీ ప్రిగోజిన్ సోమవారంనాడు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ ఉదంతానికి సంబంధించి అనేక ప్రశ్నలకు సమాధానం లేదు. దీని గురించి ఊహించిందే అన్నట్లుగా పశ్చిమ దేశాల స్పందన ఉంది. మాస్కోను పట్టుకుంటామంటూ ఉక్రెయిన్ లోని రష్యా ఆధీనంలోని ప్రాంతాల నుంచి బయలు దేరిన ఈ ప్రైవేటు దండు (పిఎంసి) జూన్ 24 శనివారం నాడు ఒక్క తూటాను కూడా పేల్చకుండానే సరిహద్దులోని రష్యా నగరమైన రోస్టోవ్ అన్ డాన్‌లోని మిలిటరీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్నది. అక్కడి నుంచి మాస్కో నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉండగా (కొన్ని వార్తల ప్రకారం రెండు వందల కిమీ) నాటకీయ పరిణామాల మధ్య తన దళాలు వెనక్కు తిరుగుతున్నట్లు, తిరిగి ఉక్రెయిన్‌లో పోరు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లాలని వ్యాగ్నర్ కంపెనీ అధిపతి ఎవగెనీ ప్రిగోజిన్ ప్రకటించాడు. రష్యా మిత్రదేశమైన బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంలో కుదిరినట్లు చెబుతున్న రాజీ మేరకు వ్యాగ్నర్ దళం, దాని అధిపతి మీద ఎలాంటి విచారణ ఉండదు. దళాలు తిరిగి ఉక్రెయిన్‌లో ఉన్న ప్రాంతానికి వెళతాయి. అధిపతి ప్రిగోజిన్‌కు బెలారస్ ఆశ్రయం కల్పిస్తుంది. వ్యాగ్నర్ దళాలు తమ వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే అప్పగిస్తే వారి మీద ఎలాంటి విచారణ ఉండదు. తిరుగుబాటులో పాల్గొనని వారిని మిలిటరీ కాంట్రాక్టు దళంలో సర్దుబాటు చేస్తారు. జులై ఒకటవ తేదీలోగా వారు దరఖాస్తు చేసుకోవాలి. రాజీ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే స్వాధీనం చేసుకున్న రోస్టోవ్ నగరం నుంచి వ్యాగ్నర్ దళం వైదొలిగింది. ప్రిగోజిన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన చేస్తూ అవసరం లేకున్నా ఉక్రెయిన్ మీద పుతిన్ పోరుకు దిగాడని, దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాడు. తమ దళాల మీద రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఆదేశాల మేరకు రాకెట్లు, హెలికాప్టర్లు, ఫిరంగులతో మిలిటరీ దాడి చేసి రెండువేల మందిని హతమార్చినట్లు ఆరోపించాడు. తమ తిరుగుబాటుకు కారణం ఇదే అని చెప్పాడు. షోయిగుతో భేటీ తరువాత సైనిక దళాల చీఫ్ వాలెరె గెరాసిమోవ్ తమ దండు మీద దాడులకు ఆదేశించినట్లు ఆరోపించాడు. ఈ ఆరోపణను మిలిటరీ తిరస్కరించింది. ఉక్రెయిన్ లోని బఖుమత్ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంలో వ్యాగ్నర్ దళం కీలకపాత్ర పోషించింది. అంతకు ముందు దేశ పౌరులనుద్దేశించి టీవీలో మాట్లాడిన పుతిన్ తిరుగుబాటును వెన్నుపోటుగా, విద్రోహంగా వర్ణిస్తూ దీనివెనుక ఉన్న వారిని శిక్షించాలని చెప్పాడు. ఈ కారణంగా ఉక్రెయిన్‌పై మిలిటరీ చర్య ఆగదన్నాడు. తిరుగుబాటు ప్రారంభం కాగానే బెలారస్ నేత లుకషెంకో ఒక ప్రకటన చేస్తూ పుతిన్‌కు మద్దతు ప్రకటించాడు. మరో ప్రైవేటు దండు చెచెన్ దళాల నేత కదరివ్ కూడా ఉక్రెయిన్‌లో ఉన్న మూడు వేల మంది తమ వారిని వ్యాగ్నర్ దళం మీద పోరుకు పంపుతున్నట్లు చెప్పాడు. వ్యాగ్నర్ దళాలు వస్తున్న మార్గంలో అనేక చోట్ల తనిఖీ కేంద్రాలు, భారీ ఎత్తున రష్యన్ మిలిటరీ సాయుధ శకటాలను రంగంలోకి దించారు, మాస్కో చుట్టూ భద్రతను పటిష్టం కావించారు. అరవై రెండు సంవత్సరాల ప్రిగోజిన్ ఒక నేరగాడు. పదేళ్ల పాటు జైలులో ఉండి విడుదలైన తరువాత ఆహార సరఫరా కాంట్రాక్టరు అవతారమెత్తాడు. ఆ క్రమంలో పుతిన్ వంట వాడని ఎగతాళి చేసేంతగా దగ్గరయ్యాడు. మిలిటరీ అధికారులతో సంబంధాలు పెట్టుకొని వారి మద్దతుతో జైళ్లలోని నేరగాళ్లు, నిరుద్యోగులను చేరదీసి వ్యాగ్నర్ కంపెనీ పేరుతో కిరాయి సాయుధ దళాన్ని ఏర్పాటు చేశాడు. మిలిటరీ అందచేసిన ఆయుధాలు, నిధులతో లిబియా, సిరియా తదితర దేశాల్లో అమెరికా వినియోగించిన ఐఎస్ కిరాయి మూకలను ఎదుర్కొనేందుకు పని చేశాడు. దాని కొనసాగింపుగానే ఉక్రెయిన్ లోని డాన్‌బాస్ ప్రాంతంలో ఉక్రెయిన్ మిలిటరీతో తలపడి ఆ ప్రాంతాలను పట్టుకోవటంలో, క్రిమియాను స్వాధీనం చేసుకోవటంలో కూడా కీలక పాత్ర పోషించాడు. 2016 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా కొంత మందితో కలసి సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసినట్లు కూడా వెల్లడైంది. తమ దగ్గర పాతిక వేల మంది ఉన్నట్లు ప్రిగోజిన్ ప్రకటించాడు. మరో పాతిక వేల మంది కలుస్తారని, తిరుగుబాటులో కలసి వచ్చే వారందరినీ కలుపుకుంటామన్నాడు. తాము ఎందుకోసమైతే బయలు దేరామో అది ముగిసిన తరువాత మాతృదేశాన్ని కాపాడుకొనేందుకు తిరిగి వస్తామని చెప్పాడు. రక్షణ మంత్రి దేశాన్ని, పుతిన్‌ను కూడా తప్పుదారి పట్టించాడన్నాడు. కిరాయి మిలిటరీ ఒక పెద్ద దేశంలో విఫల కుట్రకు పాల్పడటం ఇదే ప్రథమం. ప్రపంచంలో ఇలాంటి సంస్థలు 16 వేల వరకు ఉన్నట్లు అంచనా. వీటిలో ఓడలు, గనులు, చమురు బావుల వంటి వాటికి సాయుధ కాపలాతో పాటు ఎవరు డబ్బులిస్తే వారి తరపున ఇతర దేశాలు మీద యుద్ధాలు చేసేందుకు కూడా జనాలను పంపుతాయి. కొంతమంది వర్ణించినట్లు పురాతన వృత్తులలో రెండవదిగా కిరాయి మిలిటరీ ఉంది. అధికారికంగా లేదా అనధికారికంగా మన దేశంతో సహా దాదాపు అన్ని దేశాలూ పిఎంసిలను కలిగి ఉన్నాయి. వివిధ దాడుల్లో అమెరికా సైనికులు మరణించటంపై తలెత్తిన నిరసన కారణంగా గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా కిరాయి మూకలను రంగంలోకి దించుతోంది. దీంతో సైనికుల మరణాలను తగ్గించుకోవచ్చు, పౌరుల నుంచి నిరసనలు ఉండవు. నిరంతరం మిలిటరీని పోషించాలంటే ఖర్చుకూడా ఎక్కువ.

రాబోయే రోజుల్లో అధికారిక మిలిటరీ బదులు ఇలాంటి వారితోనే యుద్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. 1990 దశకంలో ప్రతి 50 మంది మిలిటరీ సిబ్బందికి ఒకరు కాంట్రాక్టు ప్రైవేటు మిలిటరీ ఉండగా ఇప్పుడు పదికి ఒకరు ఉన్నట్లు అంచనా. ఆయుధాలతో పాటు పిఎంసిల నిర్వహణ పెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది. లాటిన్ అమెరికాలో పోలీసుల కంటే కిరాయి సిబ్బంది ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు. 1990లో అమెరికా త్రివిధ దళాల్లో 21 లక్షల మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం 14 లక్షలకు కుదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారిక మిలిటరీ కంటే ఇలాంటి కిరాయి దళాలనే అమెరికా ఎక్కువగా దింపింది. అక్కడ అమెరికా 14 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టగా మూడో వంతు ప్రైవేటు మిలిటరీ కాంట్రాక్టర్లకే వెళ్లింది. 2001లో 140 బిలియన్ డాలర్లు చెల్లించగా 2019 నాటికి 370 బి. డాలర్లకు పెరిగింది. ఇరాక్ మీద దాడి చేసిన అమెరికా, దాని మిత్ర దేశాలు కూడా అదే చేశాయి. కొన్ని కంపెనీలు పిఎంసి కంపెనీల పేరుతో స్టాక్ మార్కెట్లో వాటాలను కూడా అమ్ముతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా పిఎంసిలను రంగంలోకి దింపగా వాటిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా వ్యాగ్నర్ వంటి కంపెనీలను మోహరించింది. చమురు సంపదలున్న అరేబియా దేశాలు ఇలాంటి వాటిని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాయి. ఏమెన్ వంటి చోట్ల అదే జరిగింది. లాటిన్ అమెరికాలో నిరంకుశ పాలకులు ఇలాంటి దళాలతో ప్రతిపక్షాల నేతలు, ఇతరుల మీద దాడులు, హతమార్చటం వంటి దారుణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొనసాగుతోంది. ఆఫ్రికాలో చాలా దేశాలు వాగర్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నాయి. ఏ ప్రైవేటు మిలిటరీ చరిత్రను చూసినా వారి వెనుక ప్రస్తుత, రిటైర్డు మిలిటరీ అధికారులు ఉంటారు. వారికి శిక్షణ ఇచ్చేది కూడా వారే. ప్రపంచ మిలిటరీ చరిత్రను చూసినపుడు క్రీస్తుపూర్వం నుంచి తరువాత కూడా కిరాయి సైనికుల ప్రస్తావన, వినియోగం కనిపిస్తుంది. ఆసియా దేశాలపై దండెత్తిన అలెగ్జాండర్ సేనలో ఐదువేల మంది వరకు ఉన్నారని చరిత్రకారులు చెప్పారు. అతన్ని ఎదుర్కొన్న పర్షియా మిలటరీలో పది వేల మంది గ్రీకులు ఉన్నారు. మన దేశంలోని పాలకులు కూడా కొందరు గ్రీకులను తెచ్చుకున్నట్లు వారిని యవనులుగా వర్ణించినట్లు చరిత్రలో ఉంది. రోమ్ పాలకులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేందుకు, దానిపై దాడులు చేసేందుకు ఇతర దేశాలూ కూడా వేలాది మంది కిరాయి బంట్లను సమకూర్చుకున్నాయి. చైనా యుద్ధ ప్రభువులు కూడా ఇరుగుపొరుగు దేశాలకు చెందిన వారిని కిరాయికి తెచ్చుకున్నారు. ఇక వర్తమాన అంశానికి వస్తే వాగర్ కంపెనీ నేత తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా గూఢచారులు పసిగట్టి జోబైడెన్‌కు సమాచారమందించినట్లు అమెరికా మీడియా పేర్కొన్నది. ఈ సమాచారం పుతిన్‌కు ఎందుకు అందలేదు అన్నది ప్రశ్న. ఒక వేళ తెలిసి ఉంటే తగిన జాగ్రత్తలతో రోస్టోవ్ నగరంలోని మిలిటరీ కేంద్రం వద్ద భద్రతా చర్యలెందుకు తీసుకోలేదు? అనేక ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానాలు లేవు. తమకు చెల్లించాల్సిన మొత్తాలకు కోత పెట్టారని విమర్శించినట్లు, దళాన్ని మిలిటరీ ఆధీనంలో ఉంచేందుకు వాగర్ తిరస్కరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ జాగ్రత్తలు తీసుకోలేదు. నాటో నేతలతో ప్రిగోజిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురు దాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వ్యాగ్నర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వ్యాగ్నర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణ కాని వార్తలు వచ్చాయి. ప్రిగోజిన్‌పై దేశద్రోహ విచారణ కొనసాగుతుందని కూడా సోమవారం నాడు కొన్ని వార్తలు పేర్కొన్నాయి. తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించక పోవటం, వ్యాగ్నర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వ్యాగ్నర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్–రక్షణ మంత్రి– మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు? ఏం జరుగుతోంది, ఏం జరగబోతోంది? ప్రస్తుతానికి సశేషమే.

## జూలై 2 న జరిగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ సభ తెలంగాణ జన గర్జనను జయప్రదం చేయండి



ఎరుపాలెం జోన్ 29 ప్రజాపాలన ప్రతినిధి :ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు సూర్య విక్రమాదిత్య ర్యాలీలో భాగంగా గాంధీజీ, అంబేద్కర్, వైఎస్సార్, శీలం సిద్దారెడ్డి విగ్రహలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు గ్రామగ్రామాన యువత బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహలతో కాంగ్రెస్ నినాదాలతో జై కొట్టారుగ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేశారుతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, శాసనసభ్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ జూలై 2 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మంలో జరుగు తెలంగాణ జన గర్జన సభ ను జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలంలో రామన్నపాడు గ్రామం నుండి ములుగుమాడు, సఖనివీడు,తక్కెళ్ళపాడు, మీనవోలు, ఎర్రుపాలెం,పెద్దగోపవరం గ్రామాల మీదుగా బనిగండ్లపాడు గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేశారు ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిఎల్పీ నేత లిభట్టి విక్రమార్క మల్లుకుమారుడుమల్లు సూర్య విక్రమాదిత్య పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పరి గ్రామం నుండి భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎండనకా, వాననక తన ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా వడదెబ్బ తగిలిన తన యాత్రను తెలంగాణ ప్రజల కోసం ఆపకుండా ఖమ్మం లో పాదయాత్ర పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు అలాగే ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,అయిలూరి వేంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బండారు నరసింహ రావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,అనుమోలు కృష్ణారావు, యెన్నం పిచ్చిరెడ్డి,బెజ్జం శ్రీకాంత్, ఎస్.కే బాషా, అరవింద్ రెడ్డి, అన్ని గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జనగర్జన సభను జయప్రదం చేద్దాం

**మండల కాంగ్రెస్ నాయకులు,పొంగులేటి శ్రీనన్న సైన్యం**



బోనకల్, జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి: జూలై 02 న ఖమ్మంలో జరిగే జన గర్జన సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి శ్రీనన్న సైన్యం అన్నారు.మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు,పొంగులేటి శ్రీనన్న సైన్యం ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.సిఎల్పీ నాయకులూ మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి మొదలై ఖమ్మం జిల్లా వరకు మండుటెండను సైతం లెక్కచేయకుండా 1300కీలో మీటర్లు నడిచి జూలై 02 వ తేదీన ముగింపు సభతో పాటు అదే రోజు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన అనుచర గణాన్ని జూలై 02 వ తేదీన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకునెందుకు సిద్ధమయ్యారు.ఈ రెండూ కలిసి ఏర్పాటు చేయనున్న జనగర్జన సభకు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, అభిమానులూ పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేసేందుకు మండల నాయకులూ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం సందర్భంగా ఇరువురు నేతలు కలిసి భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావడం కోసం ఐకమత్యంతో కలిసి ముందుకు నడవనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు రాపల్లి సర్పంచ్ మందాడపు తిరుమలరావు, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, జానకిపురం సర్పంచ్ చిలక వేంకటేశ్వర్లు, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి పర్వదిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించిన పలనాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నర్సరావుపేట. జూన్ 29 : ఏకాదశి పర్వదిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొని, ప్రారంభించిన పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ .ఏఆర్ అదనపు ఎస్పి రామచంద్ర రాజు ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయావరణంలోని వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక కార్యక్రమం చేపట్టి విత్తనాలు చల్లి,పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ఏఆర్ ప్రధాన కార్యాలయాన్ని( డిస్టిక్ ఏఆర్ హెడ్ కోటర్స్ ఆఫీస్) మరియు నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ భద్రతా గదిని ( గార్డ్ పోస్ట్ రూమ్) ప్రారంభించిన ఎస్పీ .ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో తలమునకలై ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాన్ని మరియు వారి యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలీస్ కాంటీన్ ద్వారా వారికి ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడం కోసం సేంద్రియ పద్ధతిలో కూరగాయలు మరియు ఆకుకూరలను పండించడం కోసం ఈ రోజు ఏకాదశి పర్వదిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయావరణంలోని వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించి విత్తనాలు నాటడం జరిగినది అన్నారు. ప్రజలందరికీ బక్రీద్ మరియు తొలి ఏకాదశి పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు శాంతి భద్రతల పరిరక్షణకు మరియు జిల్లా పరిపాలనకు ఏఆర్ విభాగం ఎంతో ప్రాముఖ్యమైనది.జిల్లాల విభజన తర్వాత నూతన పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఏఆర్ ప్రధాన కార్యాలయాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగినది.జిల్లా పోలీస్ కి సంబంధించిన ఆయుధాలు మరియు ఇతర భద్రతా పరికరాలు ఈ జిల్లా ఏఆర్ ప్రధాన కార్యాలయంలో భద్రపరచడం జరుగుతుంది. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని నిత్యం కాపలా కాసే సిబ్బంది కొరకు ఏఆర్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర్ , డీఎస్పీలు కె.వి మహేష్ , రవిచంద్ర , సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: గురువారం పాకాల మండల కేంద్రంలో యువ నాయకులు 2024 చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పాకాల ఆర్టీసీ బస్టాండ్ నందు గల వైయస్సార్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా, భారీఎత్తున బర్తడే కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి. ఎంపీపీ లోకనాథం. ZPTC పద్మజా రెడ్డి .సింగల్ విండో చైర్మన్ మునీశ్వర్ రెడ్డి.% కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి .డివిజన్ అధ్యక్షులు. హరి ప్రసాద్ రెడ్డి. కపిలేశ్వర్ రెడ్డి. భాస్కర్ నాయుడు. ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గురుభక్తుని చాటే గొప్ప ఔన్నత్యాన్ని కలిగిన వ్యక్తి

**ఏక లవ్యుడు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు**



కంచికచర్ల జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని ఇందిరా కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన ఏక లవ్య మహారాజ్ విగ్రహాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం ఆవిష్కరించారు ఏకలవ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్యుడిది మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్న త్యం ఉన్న పాత్ర అని గుర్తు చేశారు. విలువిద్య అభ్యసించాలనే ద్రోణుడిని ఆశ్రయించగా ఆయన తిరస్క రించటంతో నిరాశ చెందకుండా బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్టించుకొని స్వఅధ్యాయనం ప్రారంభిం చి విలువిద్యలో ఆరితేరిన పట్టుదల గల వ్యక్తిగా పేరు సాధించారన్నారు. గురువు అడిగిన వెంటనే ఎటు వంటి సంకోచం లేకుండా తన కుడి చేతి బొటనవేలు ను తీసి ఇచ్చి గురుభక్తిని చాటుకున్నాడని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, , కావా టి ఉషారాణి, ఓర్సు నరసింహారావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, గుగులోతు శివ నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

## స్వామి వారి అనుగ్రహంతోనే పల్నాడు జిల్లా కేంద్రం సిద్ధించింది: డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): ఆషాఢ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి. దీనినే శయన ఏకాదశి అని కూడా అంటారు. ఈ ఏకాదశి అతి ముఖ్యమైన ఏకాదశులలో ఒకటి. ఇది విష్ణు శయనోత్సవం.మన రాష్ట్ర మరియు నియోజకవర్గం ఆత్మీయ మిత్ర బంధువులందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని డా.గోపిరెడ్డి ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డా.గోపిరెడ్డి ని ఆలయ ఈవో జి.శ్రీనివాస్ రెడ్డి మరియు అర్చకస్వాములు వేద పండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు డా.గోపిరెడ్డి ఆశ్వీరచనాలు పలికి స్వామి వారి తీర్థప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సకాలంలో పడి.. పంటలు సుభిక్షంగా పండాలని స్వామివారిని కోరుకున్నారు. స్వామి వారి అనుగ్రహంతోనే పల్నాడు జిల్లా కేంద్రం సిద్ధించింది అని అన్నారు. అదేవిధంగా పవిత్ర శుద్ధ ఏకాదశి సందర్భంగా శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో అందరకీ పరిపూర్ణంగా అందాలని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట ఆలయ ఈ.వో , ట్రస్ట్ బోర్డు సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఎంపీపీ , వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ ఎక్స్ ప్రెస్ ద్వారా దేశంలోని అన్ని రైలు విద్యుద్దీకరణ గల రాష్ట్రాలకు సేవలు



హైదరాబాద్: 46 వందే భారత్ ఎక్స్ ప్రెస్ ద్వారా దేశంలోని అన్ని రైలు విద్యుద్దీకరణ గల రాష్ట్రాలకు సేవలుచేరుతున్నాయి.వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సెమీ–హై–స్పీడ్ రైలు అత్యాధునిక ప్రయాణీకుల సౌకర్యాలు మరియు తగ్గినప్రయాణ సమయంతో రైలు ప్రయాణ అనుభవం కలిగించే రీతిలో స్టేట్ అఫ్ ది ఆర్ట్ గా నిలిచింది. గౌరవప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ మరియు ఉత్తరప్రదేశ్లోని వారణాసి మధ్య మొదటి వందేభారత్ఎక్స్ప్రెస్ను జెండా ఊపి ప్రారంభించారు. 'మేక్–ఇన్–ఇండియా' స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ఈ స్వదేశీ ఇంజనీరింగ్రైలు సెట్ చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తుంది.2016లో 1వ రైలు వికాస్ శివర్లో స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలు సెట్లను తయారు చేయాలనే ఆలోచన వచ్చింది.ఈ ప్రాజెక్ట్ 2017 మధ్యలో ప్రారంభమైంది. ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నై, 2018లో ట్రైన్–18ని తయారుచేసింది, ఇది భారతదేశపు మొదటి సెమీ– హై–స్పీడ్ రైలు. సెట్, కేవలం 18 నెలల్లో. ICF (18 నెలలు అంటే 2018 నాటికి) నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే సమయం మరియు గడువును సూచించడానికి రైలుకు ట్రైన్–18 అనిపేరు పెట్టారు. డిసెంబర్ 2వ తేదీన ట్రైన్–18 కోటా–సవాయి మాధోపూర్ సెక్షన్లో గంటకు 180 కి. మీ వేగపరిమితిని కలిగివుంది జనవరి 2019లో, మేడ్–ఇన్–ఇండియా హెరీదాను గుర్తిస్తూ, భారతీయ రైల్వేలుస్వదేశీంగా తయారు చేసిన రైలు – 18కి వందే భారత్ ఎక్స్ప్రెస్ అని పేరు పెట్టడం జరిగింది. 15 ఫిబ్రవరి2019న,న్యూఢిల్లీ మరియు వారణాసి మధ్య మొదటి వందేభారత్ ఎక్స్ప్రెస్ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీప్రారంభించారు.ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 46 వందే భారత్ ఎక్స్ప్రెస్ సేవలు మెరుగైన ప్రయాణాలను నడుపుతున్నాయి.మొత్తం 24 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుతూ, వందే భారత్ ఎక్స్ప్రెస్ ఫ్లీట్ ఇతర రైళ్లతోపోల్చితే సగటున గంట ఆదా చేసే దాని సమయాన్ని ఆదా చేసే ఫీచర్ కారణంగా ఎప్పటికప్పుడు పెరుగుతూవస్తోంది. గరిష్టంగా గంటకు 160 కి. మీ వేగా పరిమితి వరకు అనుమతించదగిన వేగంతో, ఇది వేగవంతమైనవేగా వృద్ధిని అందిస్తుంది. వందే భారత్ ఎక్స్ప్రెస్ అది నడుస్తున్న మార్గంలో అత్యంత వేగవంతమైనప్యాసింజర్ రైలు.1 ఫిబ్రవరి 2022న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో మెరుగైన ఇంధన సామర్థ్యంమరియు ప్యాసింజర్ రైడింగ్ అనుభవంతో 400 కొత్త తరం వందే భారత్ రైళ్లను అభివృద్ధి చేసి తయారుచేస్తామని ప్రకటించారు. జూలై 2022 నాటికి, 102 వందే భారత్ రైళ్ల తయారీకి టెండర్ ఇవ్వబడింది. 200 వందే భారత్ రైళ్ల కోసం మరొక టెండర్ను కూడా విడుదల చేశారు.గమ్యస్థానాల అంతటా ఎలక్ట్రిఫైడ్ రైల్ నెట్వర్క్పై 46 రైలు సేవలు నడుస్తాయి. రైల్ నెట్వర్క్ విద్యుదీకరించబడిన తర్వాత అవి త్వరలో మిగిలి ఉన్న కొన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో తమదైన ముద్ర వేస్తాయి. 28 జూన్ 2023నాటికి, విద్యుదీకరించబడిన రైలు నెట్వర్క్ను కలిగి ఉన్న అన్ని రాష్ట్రాలు వందే భారత్ ఎక్స్ప్రెస్ సేవను కలిగిఉన్నాయి మరియు భారతీయ రైల్వేలు 100% ఎలక్ట్రిఫైడ్ బ్రాడ్ గేజ్ నెట్వర్క్ ను సాధించడానికి మిషన్ మోడ్లో వేగంగాకదులుతున్నాయి. విద్యుద్దీకరణ మరియు ఎప్పటికప్పుడు పెరుగుతున్న రైలు నెట్వర్క్ విస్తరణ తర్వాతభారతదేశంలోని మిగిలిన కొన్ని రాష్ట్రాలు త్వరలో వందే భారత్ కనెక్టివిటీని కలిగి ఉంటాయి.వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభమైనప్పటి నుండి ప్రయాణికుల నుండి మంచి ఆదరణ పొందింది . 01.04.2022–21.06.23 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా నడుస్తున్న వందే భారత్ రైళ్లలో 100% ఆక్యుపెన్సీ రేటు దీనికి నిదర్శనం. 2140ట్రిప్పులు చేస్తూ, 2023 ఏప్రిల్ 1వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు వందే భారత్ ఎక్స్ప్రెస్లో 25,20,370 మందిప్రయాణికులు ఎక్కారు. ఇది కాకుండా, అదే కాలానికి పునర్నిర్వచించబడిన బెర్త్ ల సంఖ్య 25,23,538.రోడ్డు మరియు వాయు రవాణాతో పోల్చితే, వందే భారత్ దాని సమర్థవంతమైన కనెక్టివిటీకి ప్రసిద్ధి చెందింది. విమానప్రయాణంతో పోలిస్తే ఇది మరింత పొదుపుగా ఉంటుంది. ఇది సౌకర్యవంతమైన/డైనమిక్ ధరలను కలిగి ఉంటుంది ప్రత్యక్ష విమానాలు లేని మార్గాల్లో అందుబాటులో ఉంటుంది. ఇది కూడా సమయం ఆదా చేసే ఎంపిక, విమానం ఎక్కేముందు విమానాశ్రయంలో అదనపు సమయం (సుమారు 45 నిమిషాలు) ఉండకూడదు.ఇది తక్కువ శబ్దం లేని ప్రయాణ అనుభవంతో సమయాన్ని ఆదా చేసే మోడ్ మరియు ట్రాఫిక్ జామ్లు ఇతర ఛార్జీలు(టోల్ ఛార్జీలు, రాష్ట్ర రవాణా పన్ను, మొదలైనవి) లేకుండా, దీనితో పాటుగా, హాట్ ఆర్బోర్డ్ అందించబడేరుచికరమైన భోజనం తిప్పగలిగే కుర్చీలు రోడ్డు మార్గాల రవాణా విధానంతో పోలిస్తే ప్రయాణ సౌకర్యాన్ని పెంచుతాయి.అదనంగా, వందే భారత్ ఎక్స్ప్రెస్ ప్రీమియం ఫీచర్ల శ్రేణిని కలిగి ఉంది. ఇది ఇంధన సమర్థవంత మరియు తక్కువకార్బన్ ఫుట్ ప్రింట్తో పర్యావరణ అనుకూలత కలిగి వుంది. ప్రయాణీకులు తమ ప్రయాణాల్లో సుందరమైన వీక్షణలనుఆస్వాదించవచ్చు. కోచ్లలో వినోదం కోసం ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్లు, ప్రతి సీటుకు మొబైల్ ఛార్జింగ్ సాకెట్లు,ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు మరియు కోచ్లలో డైరెక్ట్ డిఫ్యూజ్ లైటింగ్ ఉన్నాయి. భద్రతను దృష్టిలో ఉంచుకుని,సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి ఈ రైలు సెట్లు కవాచ్ సిస్టమ్ అమర్చబడి ఉంటాయి. టచ్–ఫ్రీ టాయిలెట్ సిస్టమ్లు క్లీనర్ మరియు మరింత వనరులతో కూడిన యూనిట్లు ఎనేబుల్ చేస్తాయి. ఇది ప్రయాణీకులసౌకర్యాన్ని పెంచుతుంది. ఇవి దివ్యాంగులకు అనుకూలమైన కోచ్లు, సాఫీగా సాగిపోవడానికి మరియు మొత్తం అనుభవాన్ని మరింత కలుపుకొనిపోయేలా చేయడానికి బ్రెయిలీ వ్యవస్థను కలిగి ఉంటాయి.ప్రయాణీకుల నుండి అనుభవాలు మరియు ప్రశంసలతో ప్రయాణాలు అత్యంత ప్రశంసించబడ్డాయి. వ్యాపారవేత్తలుమాత్రమే కాకుండా భక్తులు కూడా వివిధ ప్రధాన నగరాలకు అతుకులు లేని కనెక్టివిటీ ద్వారా ప్రయోజనం పొందారు.దీనితో, తిరుపతి, షిర్డీ, అజ్మీర్ మొదలైన అనేక గమ్యస్థానాలకు మతపరమైన పర్యాటకం పుంజుకుంది.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపు విజయవంతం

## ప్రజలకు సేవ చేయటం లో ఉన్న తృప్తి మరే కార్యక్రమంలో ఉండదు :మాజీ జడ్పీటిసి బానోతు కొండ





బోనకల్, జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ మెగా క్యాంపు విజయవంతంగా కొనసాగింది. బానోతు గణేష్ జ్ఞాపకార్థం గా గ్రామ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తానా ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. బోనకల్ ఎస్సై బోల్లెద్దు సాయికుమార్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బోనకల్ గ్రామం, పరిసర ప్రాంతానికి చెందిన సుమారుగా 250 మంది ఈ వైద్య సేవలను వినియోగించుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు మాజీ జడ్పీటిసి బానోతు కొండ మాట్లాడుతూ.... గతంలో నా కోరిక మేరకు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ రెండు సంవత్సరాలపాటు ప్రతినెల బోనకల్ మండల పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందించి సేవలందించారని, అప్పుడు గ్రామ ప్రజలు ఆ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని,గత మూడు సంవత్సరాల నుండి నాదెండ్ల కిషోర్ కుమార్ ఉచిత వైద్య శిబిరం పలు కారణ వల్ల ఆగిపోవడం జరిగిందని, అందుకు కారణంగానే స్థానిక పాస్టర్ ఎర్నెస్ట్ పాల్ తో మాట్లాడి తన ఫౌండేషన్ , గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో మరల బోనకల్ గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో మా నాన్న జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలు సైతం ఉచితంగా నిర్వహించి వారికి తగు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో కోవిడ్ సమయంలో గ్రామంలో కరోనా పాజిటివ్ వచ్చిన ప్రతి ఒక్కరికి కరోనా తగ్గేవరకు మూడు పూటలా ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవా కార్యక్రమం 100 రోజులపాటు కొనసాగిందని ఆయన గుర్తు చేశారు. అనునిత్యం ప్రజలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి మరే కార్యక్రమంలో ఉండదని కొండ తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సంజీవరావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రసాద్, ఎర్నెస్ట్ పాల్, సహకార సంఘం చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, సిపిఎం పార్టీ నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీను, బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, గంగుల నాగయ్య, మోర్ల మహేశ్వరరావు, యార్లగడ్డ చిన్న నరసింహ, భూక్యా సైదా, తెలకులపల్లి సాంబయ్య, గుగులోతు శ్రీను, మొర్ల నరసింహారావు, రావుట్ల హరి, గంగుల పుల్లయ్య, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ వైఎస్సార్‌కు ఘన నివాళులు





మేడిపల్లి, జూన్29 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు యంజాల శ్రీధర్ రెడ్డి(ఉప్పల్ వైఎస్సార్) 10వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఉప్పల్‌లో జరిగింది. ఉప్పల్ వైఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద అన్నదానం, రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, టీడీపీ మల్కాజ్‌గిరి పార్లమెంటు అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్ హాజరై శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఉప్పల్ ప్రజలకు శ్రీధర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. చిన్న వయస్సులోనే ఉప్పల్ ప్రజల్లో గొప్ప అభిమానాన్ని సంపాదించుకొని చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నేతలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



శంకరపట్నం జూన్ 29 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లోని ఈద్గాల వద్ద గురువారము ఘనంగా బక్రీద్ పర్వదినాన్ని నిర్వహించుకున్నారు. మండలంలోని కేశవపట్నం, కరీంపేట, అంబాలపూర్, ఇప్పలపల్లి, మొలంగూర్, తాడికల్, గ్రామాల్లో వేకువ జామునంచే ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహం, త్యాగాలకు ప్రతీకగా ఈ పండుగ జరుపుకొంటామని తెలియజేసారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోయ బిడ్డలకు భోజనాలు పిండివంటలు అందజేత..



తల్లాడ, జూన్ 29 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పట్టణానికి చెందిన కీ,,శే,,పత్తిగడప సెషగిరమ్మ, మల్లికార్జున రాజు జ్ఞాపకార్థం గత మూడు సం,, లు గా ఏన్కూరు మండలం ,,కొత్తమేడేపల్లి,,అడవి గిరిజన కోయ బిడ్డలకు ఎన్ జీవో ,,మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ,, చైర్మన్ ఇశ్నపల్లి శ్రీనివాస్ ద్వారా 11పదకొండు రకాలా కూరలు రుచికరమైన భోజనం పిండి వంటలు మిఠాయిలు గర్భిణీ బాలింతలకు పెరుగు మజ్జిగ బెల్లం పల్లి చెక్కలు, మొదలగు ఆహార పదార్థాలు తినుబండారాలు అందించి సామాజిక కార్యకర్త శ్రీనివాస్ సేవలు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో దాతలు యన్ , శ్రీనివాస రాజు, వెంకట లక్ష్మీ, పార్వతి, శంకర్ రాజు, దాత్రి త్రిపుర సుందరీ దేవీ,వెంకట్, సైదమ్మ, ఉపదేశకులు, అభి నవ కుమార్,సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొని అన్నదాత సుఖీభవా అంటూ ఆశీస్సులు అందించారు.

## పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలి: అఖిల భారతీయ కోలి సమాజ్ డిమాండ్...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సమాజం సిగ్గుపడేలా ముదిరాజ్ బిడ్డ అయిన ఒక పాత్రికేయుడ్ని దౌర్జన్యంగా ఇంట్లో నిర్బంధించి భౌతికంగా, మానసికంగా దాడి చేయడమే కాకుండా,ముదిరాజ్ ల గురించి అభ్యంతకరమైన భాషతో దుర్భాషలాడిన ఎం ఎల్ సి,ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే బి ఆర్ ఎస్ పార్టీ నుండి బర్తరఫ్ చేయాల్సిందిగా అఖిల భారతీయ కోలి సమాజ్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖిల భారతీయ కోలీ సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు రోటం భూపతి ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అతిపెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజులను దూషించిన అధికార పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోక పోతే రానున్న ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ కి భారీ మూల్యం చెల్లించక తప్పదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి పాడి కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి వెంటనే బర్తరఫ్ చేయాలి అని అన్నారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన తెలంగాణ బీసీ సమాజం తలుచుకుంటే బి ఆర్ ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందని హెచ్చరించారు. ఇప్పటికే క్షమాపణ చెప్పానన్న పాడి కౌశిక్ రెడ్డి మాటలలో చిత్తశుద్ధి కొరవడింది అని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్, పాడి కౌశిక్ రెడ్డి వెనక ఉండి ఆడిస్తున్న నాటకంగా తమకు కనబడుతుంది అని అనుమానం వ్యక్తం చేశారు. క్షమాపణతో సరిపోదని వెంటనే పాడి కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం ద్వారా ముదిరాజ్ సమాజానికి న్యాయం చేయాల్సిందిగా ముఖ్య మంత్రి ని అభ్యర్థించారు. గతంలో ఉద్యమాన్ని ఊపిరిగా బ్రతికిన ముదిరాజ్ బిడ్డ ఈటెల రాజేందర్ ని బి ఆర్ ఎస్ పార్టీ రక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు,వచ్చే ఎన్నికలలో ముదిరాజులందరూ ఏకమై బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తెలంగాణ మన ముదిరాజ్ సభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్,కె. హనుమంతరావు,గరిగంటి రమేష్, అశోక్, పులి జగన్,నారాయణ, సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ రికార్డ్ హైదరాబాద్ టీఎక్స్ హాస్పిటల్లో ఏడు నెలల బాబుకు అరుదుగా ఏర్పడే బ్లాడర్ స్టోన్స్ సర్జరీ విజయవంతం




మేడిపల్లి, జూన్29 (ప్రజాపాలన ప్రతినిధి) :హైదరాబాద్ టీఎక్స్ హాస్పిటల్లో జూన్ 13వ తేదిన జస్విక్ అనే ఓ ఏడు నెలల పసిబిడ్డకి కొలిసిస్టెక్టమీ సర్జరీని డా. డి.వి.ఎల్ నారాయనరావు విజయవంతంగా పూర్తి చేసారు. డా. డి.వి.ఎల్ నారాయనరావు మాట్లాడుతూ ఏడు నెలల పసి పిల్లలికి చాలా అరుదుగా గాల్డర్లో రాళ్ళు తయారు అవుతాయి, అలాంటి సర్జరీని చేయడం ప్రపంచ స్థాయి రికార్డ్ గా భావించాలి అని అన్నారు. జస్విక్ తరచు విరోచనాలకి పోతూ, ఏడుస్తుంటే తల్లిదండ్రులు తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా, అల్ట్రాసౌండ్లో బాబుకి గాల్ బ్లాడర్ 16ఎమ్. ఎమ్ క్యాల్యులెస్ ఉన్నట్టు నిర్ధారించి హైయ్యర్ సెంటర్ అయిన హైదరాబాద్ లోని టిఎక్స్ హాస్పిటల్కి వెళ్ళమని సలహా ఇవ్వడంతో, తల్లిదండ్రులు బాబుని తీసుకుని టిఎక్స్ హాస్పిటల్లో జాయిన్ చేసారు. ఇంకా డా. డి.వి.ఎల్ నారాయనరావు మాట్లాడుతూ వైద్య బృంధం అయిన పిడియాట్రిక్ డాక్టర్స్ డా. శ్రీనివాస్, డా. అర్జున్ రెడ్డి, డా. నికిల్ నాగ్క, ఇంకా అనస్తీషియన్ టీం మరియు పోస్ట్ ఆపరేటివ్ క్రిటికల్ కేర్ టీం డాక్టర్లు డా. ఏడుకొండలు, డా. సందీప్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే టిఎక్స్ హాస్పిటల్లో ని నర్సింగ్ స్టాఫ్ సహకారం వల్లే బేబీ జస్విక్ తొందరగా కోల్కోగలిగాడు అని అన్నారు. టిఎక్స్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. దీపక్ రాజు, డా. కీర్తికర్ రెడ్డి, మిస్టర్. రవీంధ్రా రెడ్డి, మేనేజ్ మెంట్ టీం శ్రీకాంత్ వొడ్నాల, కిషోర్ కుమార్ తమ హాస్పిటల్లో ప్రపంచం స్థాయి రికార్డ్ భావించబడే ఇలాంటి అరుదైన సర్జరీని విజయవంతంగా చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

## బీసీలకు పోడు పట్టాలు ఇచ్చి, రుణమాఫీ చేయాలి

### బీసీ సంఘం రైతు అధ్యక్షుడు మారుతి పటేల్




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : బీసీలకు పోడు పట్టాలు ఇచ్చి, రైతు రుణమాఫీ చేయాలని, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగారే మారుతి పటేల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మారుతి పటేల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 30 తారీఖున బంజారా, ఆదివాసి, గిరిజనులకు, పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతు బంధు పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని బీసీ రైతులు కూడా పోడు భూములు దున్నుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్నారని, కానీ ఇప్పటివరకు వాళ్లకు ఎలాంటి పట్టాలు లేవన్నారు. చాలామంది ఇలాంటి భూములపై ఆధార పడి జీవనం గడుపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీలకు పోడు పట్టాలు ఇచ్చి రుణమాఫీ చేయాలని కోరారు.

## విద్యావ్యవస్థలో న్యాయం కోసం పోరాటం చేస్తాం: మాదిగ దండోరా అధ్యక్షుడు దోమల మల్లేష్ మాదిగ




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): విద్యా వ్యవస్థలో ప్రైవేటు,కార్పొరేట్ విద్యాలయాల్లో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా సమాజంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, అగ్రకుల పేదలకు న్యాయం జరిగే దిశలో మాదిగ దండోరా ధర్మపోరాటం చేస్తుందని మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు దోమల మల్లేష్ మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాదిగ దండోరా ఆవిర్భావ సభ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ కులస్తులకు దక్కవలసిన హక్కుల గురించి మాదిగ దండోరా పోరాటం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల నుండి నగరానికి వలస వచ్చి చదువుకునే దళిత బిడ్డలకు ఉండడానికి సంక్షేమ హాస్టల్ వసతి ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, తమ స్థలాల్లోనే ఆ నిర్మాణాలు చేసి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అడ్డగోలు ఫీజుల వసూళ్ల విషయంలో తల్లిదండ్రులు ప్రస్తుత సమయంలో అత్యంత వేదనకు గురి అవుతున్నారని, అలాంటి వారు ప్రతి ఒక్కరికి మాదిగ దండోరా అండగా ఉంటుందని తెలిపారు. త్వరలోనే మాదిగ దండోరా చేయబోయే ఉద్యమాల గురించి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి మాట్లాడుతామని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల విషయంలో తక్షణమే మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు పరశురామ్ మాదిగ, బొజ్జ శ్రీధర్, కిరణ్ కుమార్, చిప్పలపల్లి నర్సింహా, కీసరి భవాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ రావుకు పితృవియోగం... పరామర్శించిన జనగాం జిల్లా జర్నలిస్టులు



వరంగల్ జిల్లా 29 జూన్ ప్రజాపాలన: తెలంగాణాలో ప్రముఖ తెలుగు దినపత్రిక అయిన నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ గా పని చేస్తున్న దేవేందర్ రావుకు పితృవియోగం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జనగామ జిల్లా విలేకరుల బృందం వరంగల్ లోని దేవేందర్ రావు స్వగృహంలో వారికి సంతాపాన్ని ప్రకటించినట్లు తరిగొప్పుల విలేకరి తాటి శ్రీనివాస్ తెలియజేశారు. జనగాం జిల్లా జర్నలిస్టుల ఇంచార్జీ ఎండ బట్ల భాస్కర్, ఎడివిటి మాలోత్ రాజు, పాలకుర్తి నియోజక వర్గ విలేకరి గుగులోత్ దేవోజి, స్టేషన్ ఘన్ పూర్ నియోజక వర్గ విలేకరి కొంగరి అర్జున్, తరిగొప్పుల విలేకరి తాటి శ్రీనివాస్, జాఫర్ ఘడ్ విలేకరి నల్లతీగల వెంకట్ తదితరులు దేవేందర్ రావును మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు.

## మోటర్ బైక్ ర్యాలీ.. కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందాల కేళి



ఎర్రుపాలెం జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామం నుండి విక్రమాదిత్య సారధ్యంలో బైక్ ర్యాలీ గురువారం అత్యంత ఆనంద ఉత్సవాల నడుమ ప్రారంభమై ఎర్రుపాలెం రింగ్ సెంటర్ మీదుగా బనిగండ్లపాడు సిద్ధారెడ్డి విగ్రహం వద్ద ముగింపు సభను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల కోసం మన భట్టి విక్రమార్క అనేక గ్రామాలు తిరుగుతూ నిరంతర ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క కష్టాలను తెలుసుకుంటూ తన పీపుల్స్ మార్చ్.పాదయాత్రను విజయవంతం చేస్తున్నారు . 2వ తారీఖున ముగింపు సభను అత్యంత ఘనంగా భారీ సభతో ముగింపు పలకాలని మండలపార్టీ అధ్యక్షులు ఏమి రెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం భోజన కార్యక్రమం విఏర్పాటు చేసి విందు కార్యక్రమం పాల్గొని ఈ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు , వివిధ హోదాలో ఉన్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ గడ్డ .. మరవదు నిన్ను బిడ్డ



ఎర్రుపాలెం జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): పాలమూరుబిడ్డ సాయి చందన్న నీ పాటతెలంగాణ ప్రజానీకం మరవద్దు బిడ్డ .అనేక ఉద్యమంలో తెలంగాణ కోసం నీ గొంతుకు వినిపించి ముఖ్యమంత్రిని సైతం కంట తీరుపెట్టించిన నీ పాట అజరామరం .రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా రక్త బంధం విలువ నీకు తెలియదురా అంటూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల గురించి పాడిన పాట అద్భుతం. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ కీర్తిశేషులు శ్రీ సాయి చందు గురువారం అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా మనోధైర్యం కల్పించాలని కోరుకుంటూ మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పంబిసాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ మండలం కమిటీ తరపున సంతాపాన్ని తెలియజేశారు.

## మరణించిన రైతు పట్నం ఆండాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి: ఉప్పరగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోఈరోజు ఇబ్రహీంపట్నం సేరిగూడ లిమిటెడ్ ద్వారా ఇటీవలే మరణించిన పటేల్ గూడ గ్రామానికి చెందిన రైతు పట్నం ఆండాలు మరణించడంతో వ్యవసాయ సహకార సంఘం ద్వారా మల్లయ్య కు కుటుంబ సభ్యులు కు 15000 వేలు రూ ఆర్థిక సహాయం పాలక మండలి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, బొమ్మకంటి అశోక్, మేడిపల్లి పుల్లయ్య, సుబ్బారి జంగయ్య, కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సీఈఓ బోసు పెల్లి గణేష్ గ్రామ పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని. జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం బక్రీద్ పండుగ సందర్భంగా అరుట్ల గ్రామంలో ఈద్గా దగ్గరకు వెళ్లి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ హోలయి బలయి తీసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ అరుట్ల గ్రామ సర్పంచ్ కొంకర విష్ణు వర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ పాండల జంగయ్య గౌడ్ పెద్దలు గుడ్డి మల్ల చెంద్రయ్య ముదిరాజ్ ముస్లిం సోదరులు .యండి. రావుపు . ఇర్ఫాన్. యండి. హర్షత్ యండి జంగిర్.యండి. గప్పర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి చుక్కమ్మకు నివాళులర్పించిన మువ్వా, కొండూరు..



తల్లాడ, జూన్ 29 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆమె దశ దినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరు సుధాకర్ హాజరయ్యారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

## యశ్విత, సారికాలను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్..



తల్లాడ, జూన్ 29 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన తోట హనుమంతరావు, శ్రీలత దంపతుల కుమార్తెల యశ్విత, సారికలా ఓణీల అలంకరణ వేడుక గురువారం అన్నారుగూడెంలోని మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.లి

**చుక్కమ్మకు నివాళులు..**

అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ దశదినకర్మ కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), వడ్డే రామారావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, దుగ్గినేని వెంకటేశ్వరరావు, చింతల నరేష్, తదితరులు ఉన్నారు.

# సైదాపూర్ లో బక్రీద్ వేడుకలు

### త్యాగానికి ప్రతీక మానవ విశ్వాసానికి దైవ పరీక్ష బక్రీద్. ఈదుల్ అజ్ హా



సైదాపూర్: ప్రజా పాలన: జూన్ 29: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని ఈదుగా లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అంగరంగ వైభవముగా జరుపుకున్నారు అనంతరం జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం హాలేయి సలాం ఆయన సతీమణి హాజీరాకు వారి వృద్ధాప్యంలో అల్లా వారికి లేక లేక సంతాన ప్రాప్తి కలిగించారు హజీరాకు తమ కుమారుడు అయిన ఇస్మాయిల్ జన్మించారు ఇబ్రహీం హాలేయి సలాం కు అల్లా అనేక రకములైన పరీక్షలను పెట్టాడు ఒక రోజున ఇబ్రహీం అలేయి సలాం ఒకరోజు రాత్రి నిద్రిస్తున్న సమయంలో అల్లా తన కలలో కనపడి నాకు నీ కుమారుడు అయిన ఇస్మాయిల్ని కురుబాని ఇవ్వాలి అని చెప్పగా అల్లా పేరిట బలిదానం చేస్తున్నట్లు కలగంటాడు దీనితో అల్లా తన కుమారుడైన ఇస్మాయిల్ ను బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ ను బలిదానం ఇచ్చేందుకు సిద్ధపడతాడు తన తండ్రి అంతరంగాన్ని గ్రహించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లా మార్గంలో బలి అయ్యేందుకు సిద్ధపడతాడు బలి ఇచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డు వస్తే తన బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే అల్లా తో అవిశ్వాస ఘాతకుడిగా నిలవ కుండా ఉండాలని భావించి తన కనులకు గంతలతో తనను కట్టి బలి ఇవ్వమంటూ తన తండ్రి అయిన ఇబ్రహీం కు తెలియజేస్తారు ఆ మేరకు అల్లా నామ స్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు ఇబ్రహీం సిద్ధం కాగా ఇబ్రహీం తన కొడుకు ఇస్మాయిల్ గొంతు పై కత్తి పెట్టిన క్షణంలో ఆ కత్తి పూలమాలగా ఇస్మాయిల్ మెడలో పడుతుంది త్యాగ నిరతకి మెచ్చిన అల్లా ఆఖరు క్షణంలో తన కొడుకు అయినా ఇస్మాయిల్ ను తప్పించి అదే స్థానంలో ఒక పొట్టేలును ప్రత్యక్ష పరుస్తారు దీంతో పొట్టేలు గొంతు తెగి అల్లా మార్గంలో అది కుర్బాన్ గా అవుతుంది ఇబ్రహీం త్యాగనిరతిని మెచ్చిన అల్లా ఆ రోజు నుంచి ఈదుల్ అజ్ హా లేదా బక్రీద్ అని పిలుస్తారు భక్తి త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టడాన్ని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు ఇస్లాం ధర్మం అంటే శాంతి అహింస దయా కరుణా ప్రేమ ఐకమత్యం మానవత్వానికి చిహ్నమని తెలిపారు బక్రీద్ పండుగ ముందు ముస్లింలు పవిత్రమైన మొక్క అజ్ యాత్ర కు వెళ్లడం సాంప్రదాయంగా భావిస్తారని కాబాతుల్ల చుట్టూ ఏడూ ప్రదక్షిణలు చేస్తారని తెలిపారు కురుబాని ఇచ్చిన వారు ఆ యొక్క కురుబానిని మూడు భాగాలుగా విభజించి ఒక భాగం తమ కుటుంబం కోసం రెండవ భాగం నిరుపేదల కోసం మూడో భాగం ఇరుగు పొరుగు వారికి ఇవ్వాలని కురాన్ గ్రంథంలో ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ.ఎండి జాఫర్. ఎండి సత్తార్. ఎండి రజాక్. ఎండి రఫీ. ఎండి గౌస్. ఎండి సలీం. ఎండి సమీర్.సయ్యద్ లాలు. సయ్యద్ చాంద్. సయ్యద్ సలీం. సయ్యద్ ముజీర్. సయ్యద్ నజీర్. మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పలు దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు



మధిర జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి వినాయకుని గుడిలో భక్తుల కోసం పూజారి రవి శాస్త్రిచే ప్రత్యేక పూజలుతొలి ఏకాదశి కావడంతో వెంకటేశ్వర స్వామి మృత్యుంజ స్వామి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వర్తక సంఘం కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సాయిబాబా దేవాలయం అయ్యప్ప స్వామి బంజారా కాలనీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయం జమలాపురం చిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వినాయకుని రూరల్ అనేది గ్రామాల్లో అనేక దేవాలయాలు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు అనేక దేవాలయాలు లో పోటెత్తిన భక్తుల ఉదయం అనేక దేవాలయాలు స్వామివారి అభిషేకాలు ప్రత్యేక పూజలు తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన అనేక దేవాలయం. ప్రతి ఒక్క భక్తునికి గోత్రనామాలు చెప్పి వారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రతి ఒక్క భక్తులకు పూజలు నిర్వహించారు స్థానిక సాయి బాబా దేవాలయము ప్రతి గురువారంనాడు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులు కాగలరు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారుఈరోజు ప్రసాదంగా భక్తులకు ప్రత్యేకంగా పేలపిండిని అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు అర్చకులు దేవాలయ సభ్యులు పాల్గొన్నారు.

# మడుపల్లిలో ముగిసిన వైద్య శిబిరం



మధిర జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామలో గ్రేస్ క్యాన్సర్ మిషన్,హైదరాబాద్గ్రేస్ సర్వీస్ సొసైటీ, ఖమ్మంమరియు తానా వారు సంయుక్తంగా ఎర్నెస్ట్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి లింగాల కమల్ రాజు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి, ప్రసంగిస్తూ పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలనే సంకల్పం తో గ్రేస్ వారు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. అలాగే ఎంతో వ్యయ ప్రయాసలతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్న గ్రేస్ ఫౌండేషన్ వారికి, ఎర్నెస్ట్ పాల్ గారికి అభినందనలు తెలియచేసారు. ఈ శిబిరంలో 120మందికి గ్రేస్ మిషన్ ఫౌండేషన్ వైద్యులుడాక్టర్ సంజీవ రావుడాక్టర్ మౌనిక మరియు వారి బృందం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి6వ వార్డ్ కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి ఓంకార్7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్, తెరాస నాయకులు శీలం వెంకటరెడ్డి, తొగరు. ఓంకార్,మేడికొండ. కిరణ్,ఐలూరి.ఉమాలు, తలారి.శేఖర్ జల్లా కృష్ణారావు, కాసిన శేషయ్య నంద్రు. బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ నమాజ్ జరుపుకున్న మున్సిపాలిటీలో పలు గ్రామ ప్రజలు



మధిర రూరల్ జూన్29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో రూరల్ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్ధనలు జరుపుకున్న ముస్లిం సోదరులు ముస్లింలకు పవిత్రమైన ఈద్గాహ్ లో బక్రీద్ -ఈద్ అల్ – అదా పండుగ సందర్భంగా భక్తి శ్రద్ధలతో నమాజ్ లో పాల్గొని బక్రీద్ పండుగను జరుపుకున్న మున్సిపాలిటీలోపలు గ్రామప్రజలు.ఈ సందర్భంగా ఖాజీపురం గ్రామం యువత దిగిన ఈద్ స్పెషల్ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరు బాగుండాలని అల్లాహ్ ని ప్రార్ధించినట్టు మున్సిపాలిటీ పరిధిలో ఖాజీపురం గ్రామప్రజలు తెలుపుతూ అందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సిఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

### సమ్మె నోటీసు అందించి సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల జూన్ 28, (ప్రజాపాలన): చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలలో దాదాపు 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని వీరిలో పారిశుద్ధ కార్మికులు స్వీపర్లు పంపు ఆపరేటర్లు ఎలక్ట్రీషియన్లు డ్రైవర్లు కారోబార్లో బిల్ కలెక్టర్ తదితర కేటగిరీలో నర్సరీలు వైకుంఠధామం పార్కులో ఆఫీసు నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారు గత 20, 30 సంవత్సరాలుగా పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బందికి పర్మనెంట్, పనికి గుర్తింపు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30% పిఆర్సి అన్ని శాఖల ఉద్యోగులకు ప్రకటించిన గ్రామపంచాయతీ కార్మికులను మరిచిపోయిందని అన్నారు దాని గురించే సమ్మె చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల నాయకులు ప్రభుదాస్, సాయిబాబా గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు ఆంజనేయులు గౌడ్, రాములు నర్సింలు వెంకటేష్ చంద్రశేఖర్ మాణిక్యం, రాజు, కైరాత్,శ్రీను గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి



బోనకల్ జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గురువారం మండల పరిధిలోని రావినూతల, చొప్పకట్లపాలెం గ్రామాలలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా స్టేషన్ రావినూతల లో టిడిపి మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ సతీమణి రావుట్ల పద్మావతి ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకోగా ఆమెను పరామర్శించి, వారి మాతృ మూర్తి కి ఇటీవల కాలు విరగగా వారి ఇరువురి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చొప్పకట్లపాలెం గ్రామంలో తెలుగుదేశం నాయకులు మండేపూడి మోహన్ రావు చెయ్యి విరగగా వారిని పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతున్న మండేపూడి వెంకట నర్సమ్మ ను, మెట్టెల లక్ష్యాద్రి భార్య సునీతను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొమ్మినేని సైదయ్య, చిదిరాల వెంకటేశ్వర్లు, ఏసుపోగు నాగేశ్వరరావు, మండేపూడి గోర్కే నంద్యాల వెంకటేశ్వర్లు, రాచబంటి నవీన్, బోగ్గవరపు రామచంద్రరావు సాతేల్లి ఈశ్వరచారి, తెల్లబోయిన లక్ష్మి ,తన్నీరు వెంకయ్య పాల్గొన్నారు.

## మూగబోయిన దళిత గళం..: చెన్నయ్య





హైదరాబాద్ 29 జూన్ ప్రజాపాలన: గుర్రం గూడ లో సాయి చందు భౌతిక దేహానికి పూల మాలలతో నివాళులు అర్పించిన చెన్నయ్య. తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, ప్రముఖ గాయకుడు సాయి చంద్ అకాల మృతి పట్ల మాల సంఘాల జేఏసీ ఛైర్మన్ జి చెన్నయ్య తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పాటలను పాడిన గళం ఈ నాడు మూగ బోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ సమాజానికి ముఖ్యంగా తన ఆటపాటల ద్వారా ఎనలేని సేవలందించిన సాయిచంద్ మరణం దళిత సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ భూమిపై తన పాట ఉన్నన్ని రోజులు ఆయన పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిన్ని ప్రార్థించారు. సాయిచంద్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు, మన్నే శ్రీధర్, గోపోజు రమేష్, మంచాల లింగ స్వామి, గాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# హిట్ మూవీకి పార్ట్ 2 కన్ఫర్మ్



కమర్షియల్ గా శ్రీ విష్ణు సూపర్ డూపర్ హిట్స్ ను సొంతం చేసుకోలేక పోయినా కూడా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చి పెట్టిన పలు సినిమాలను చేశాడు. శ్రీ విష్ణు తాజాగా సమజవరగమన అనే సినిమాలో నటించాడు. ఆ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ విష్ణు పలు మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇచ్చాడు. మరో వైపు సోషల్ మీడియాలో నెటిజన్స్ తో చిట్ చాట్ చేశాడు. ఆ సందర్భంగా ఒక నెటిజన్ మీరు నటించిన సూపర్ హిట్ మూవీ రాజరాజ చోరా సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచన ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించాడు. అందుకు శ్రీ విష్ణు ఆసక్తికర సమాధానం చెప్పి అందరిని సర్ ప్రైజ్ చేశాడు. రాజరాజ చోర సినిమా సీక్వెల్ కాదు కానీ ప్రీక్వెల్ కచ్చితం ఉండబోతుంది అంటూ ప్రకటన చేశాడు. దాంతో మరోసారి రాజ రాజ చోర సినిమా తో శ్రీ విష్ణు ను చూడబోతున్నాం అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విభిన్నమైన కాన్సెప్ట్ తో వచ్చిన రాజరాజ చోర సినిమా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసిన విషయం తెల్సిందే. అందుకే ఆ సినిమాకు పార్ట్ 2 ని తీసుకు రావాలని దర్శకుడు హసిత్ గోలీ మరియు శ్రీ విష్ణు చర్చలు జరుపుతూ వచ్చారు.

ఎట్టకేలకు ఆ సినిమా కోసం స్క్రిప్ట్ వర్క్ రెడీ అయినట్లుగా తెలుస్తోంది. సినిమా కు సీక్వెల్ కంటే కూడా ప్రీ క్వెల్ అయితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో కథ ను రెడీ చేసినట్లుగా శ్రీ విష్ణ సన్నిహితుల వద్ద పేర్కొన్నాడు. మొత్తానికి శ్రీ విష్ణు రాజరాజ చోరా సినిమా పార్ట్ 2 కన్ఫర్మ్ అయ్యింది. అది ఎప్పుడు పట్టాలెక్కబోతుంది అనేది త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.


## "ఇండియన్ 2" రిలీజ్ పై లేటెస్ట్ క్లారిటీ.!




కోలీవుడ్ సీనియర్ స్టార్ హీరో లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా మావెరిక్ దర్శకుడు శంకర్ తో ఇపుడు సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం "ఇండియన్ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి దర్శకుడు శంకర్ మాత్రమే కాకుండా కమల్ హాసన్ కూడా సినిమా అవుట్ పుట్ విషయంలో సూపర్ కాన్ఫిడెన్స్ గా ఉండగా ఈ సినిమా రిలీజ్ విషయంలో కొన్నాళ్ల నుంచి సస్పెన్స్ నెలకొంది. అయితే ఇప్పుడు ఈ అంశంపై అయితే ఓ తుది క్లారిటీ వినిపిస్తుంది. ఈ చిత్రం ఎట్టి పరిస్థితుల్లో ఫాస్ట్ రిలీజ్ అయితే ఉండకపోవచ్చు అట. మెయిన్ గా ఈ ఏడాదిలో కానీ సంక్రాంతి రిలీజ్ ఉండదనే తెలుస్తుంది. సినిమాకి ఉన్న బ్యాలన్స్ వర్క్ విజువల్స్ ఎఫెక్ట్స్ పనులు పరంగా వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ కావచ్చని తెలుస్తుంది. దీనితో అయితే ఈ అవైటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ వచ్చే ఏడాది సమ్మర్ రేస్ లో రిలీజ్ కానుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

## అల్ట్రా స్టైలిష్ లుక్ లో సాయి తేజ్ 'బ్రో'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తేజ్ మల్టీస్టారర్ గా నటిస్తున్న చిత్రం బ్రో. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి త్రివిక్రమ్ మాటలు అందించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ ముహూర్తం ఖరారు చేశారు. ఇప్పటికే ఓ మాస్ పోస్టర్ ను రిలీజ్ చేసి టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్.. తాజాగా టైం కూడా ఫిక్స్ చేశారు. జూన్ 29 సాయంత్రం 5.04గంటలకు ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అలాగే సాయి తేజ్ కు సంబంధించి ఓ అల్ట్రా స్టైలిష్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇందులో సాయి బిస్కెట్ కలర్ సూట్ లో సూపర్ గా ఉన్నారు. కంటికి కళ్ళజోడు భుజానికి బ్యాగ్ తగిలించుకొని స్టైలిష్ గా నడుస్తూ కనిపించారు. ఇక ఈ సినిమా ఒరిజినల్ వెర్షన్ లో సముద్రఖని నటించడమే కాదు ఈ సినిమాకు దర్శకత్వం కూడా వహించారు. తమిళంలో సముద్రఖని నటించిన పాత్రలోనే పవన్ కనిపిస్తుండగా.. తంబి రామయ్య అనే మరో కీలక పాత్రలో సాయి ధరమ్ తేజ్ నటిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే పవన్.. మరోసారి సముద్రఖనితో పనిచేయనున్నట్లు కూడా తెలుస్తోంది. అయితే ఈసారి రీమేక్ కథతో కాకుండా.. ఓ స్ట్రైట్ స్టోరీతో సినిమా రానుందని అంటున్నారు. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఇక బ్రో సినిమా విషయానికి వస్తే.. రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ను నెట్ ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలిసింది. అలాగే శాటిలైట్ రైట్స్ను జీ తెలుగు దక్కించుకుందట. ఇక ఈ సినిమాలో పవన్ సాయితేజ్లతో పాటు కేతిక శర్మ ప్రియా ప్రకాష్ వారియర్ తనికెళ్ళ భరణి బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాల నడుమ వస్తోన్న ఈ చిత్రాన్ని జులై 27న వరల్డ్ వైడ్గా విడుదల చేస్తున్నారు. దీనికి థమన్ సంగీతం అందిస్తున్నారు.




## "ఈ నగరానికి ఏమైంది?" కి అదిరిన రెస్పాన్స్.!

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ హీరోగా టాలెంటెడ్ ఫిలిం మేకర్ తరుణ్ భాస్కర్ కాంబినేషన్ లో తెరకెక్కించిన చిత్రం "ఈ నగరానికి ఏమైంది?" కోసం తెలిసిందే. మరి ఈ చిత్రం రిలీజ్ అయ్యి నేటితో ఐదేళ్లు కంప్లీట్ చేసుకోవడంతో మేకర్స్ ఫ్యాన్స్ డిమాండ్ మేరకి మళ్ళీ ఈరోజు రీ రిలీజ్ ని ప్లాన్ చేయగా దీనికి క్రేజీ రెస్పాన్స్ అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చింది. మరి ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో అయితే మొత్తం 210 స్క్రీన్స్ లో రిలీజ్ చేయగా ఈ అన్నిట్లో కూడా హౌస్ ఫుల్స్ పడినట్టుగా మేకర్స్ చెప్తున్నారు. దీనితో అయితే ఈ చిత్రానికి ఎలాంటి రెస్పాన్స్ వచ్చిందో మెయిన్ గా యూత్ ఎంత ఎగ్జైటెడ్ గా ఉన్నారో అర్ధం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటించగా వివేక్ సాగర్ సంగీతం అందించాడు. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ వారు ఈ క్లాసిక్ ని నిర్మాణం వహించారు.




## యాత్ర 2.. ప్లాన్ ఎలా ఉందంటే..



వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో మహి వి రాఘవ దర్శకత్వంలో తెరకెక్కిన యాత్ర ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో మమ్ముట్టి రాజశేఖర్ రెడ్డి పాత్రలో నటించారు. ఆయన పాత్రకి నిండుతనం తీసుకొచ్చారు. 2019 ఎన్నికలలో వైసీపీ సక్సెస్ లో ఈ యాత్ర 2 ప్రభావం కూడా కొంత వరకు ఉందని చెప్పొచ్చు. మరల నాలుగేళ్ల తర్వాత మహి వి రాఘవ యాత్ర 2 మూవీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు యాత్ర 2 సినిమా కొంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సీక్వెల్ లో రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత జగన్ చేపట్టిన ఓదార్పు యాత్ర అలాగే 2019 ఎన్నికల ముందు చేసిన పాదయాత్ర నేపథ్యంలో కథాంశం ఉంటుందంట. ఇప్పటికే దీనిపై దర్శకుడు మహి వి రాఘవ క్లారిటీ ఇచ్చేశారు. ఇక బాలీవుడ్ యాక్టర్ ప్రతీక్ గాంధీని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. తాజాగా మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ యాత్ర 2 గురించి తెరపైకి వచ్చింది. జులైలో ఈ చిత్రాన్ని దర్శకుడు మహి వి రాఘవ స్టార్ట్ చేయబోతున్నారంట. అలాగే మార్చి 2024లో రిలీజ్ చేయడానికి టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే క్యాస్టింగ్ అంతా ఖరారైందని తెలుస్తోంది. త్వరలో దీనికి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రావడంతో పాటు షూటింగ్ కూడా స్టార్ట్ చేస్తారంట. మహి వి రాఘవ తాజాగా సేవ్ ది టైగర్స్ సైతాన్ వెబ్ సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ రెండు మంచి హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. ఇక ఇప్పుడు టైమ్ దొరకడంతో యాత్ర 2పైన వర్క్ స్టార్ట్ చేస్తినట్లు తెలుస్తోంది. మార్చి 2024లో రిలీజ్ అంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల టార్గెట్ గానే ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మరి ముఖ్యమంత్రి జగన్ రియల్ లైఫ్ స్టోరీని తెరపై చూసి ప్రేక్షకులు ఏ మేరకు కనెక్ట్ అవుతారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## న్యూ లుక్ లో అదరగొట్టిన రామ్ పోతినేని

యువ నటుడు రామ్ పోతినేని ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఒక భారీ మాస్ యాక్షన్ పాన్ ఇండియన్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. యువ నటి శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి భారీ వ్యయంతో నిర్మస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ టీజర్ ఇప్పటికే రిలీజ్ అయి అందరినీ ఆకట్టుకుంది. విషయం ఏమిటంటే, ఎప్పటికప్పుడు సరికొత్త ట్రెండ్స్ ని ఫాలో అయ్యే హీరో రామ్ తాజాగా న్యూ ట్రెండీ స్టైల్ లుక్ లో అదరగొట్టారు. టోటల్ గా బ్లాక్ ఔట్ ఫిట్స్ తో పాటు గాగుల్స్ కూడా పెట్టుకున్న రామ్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా రామ్, బోయపాటి ల సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా జరుగుతుండగా దీనిని సెప్టెంబర్ 15న గ్రాండ్ గా పలు భాషల్లో అత్యధిక థియేటర్స్ లో రిలీజ్ కానుంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989